

కరారి దంపతుల హత్య కేసులో 5 గురికి ఉరి

శిక్ష ప్రకటించిన న్యాయమూర్తి

- బాధిత కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం
- గాయపడిన ప్రత్యక్ష సాక్షికి రూ.20 లక్షలు ఇవ్వాలని ఆదేశం

ఉమ్మడి చిత్తూరు జిల్లా చరిత్రలోనే ఒక సంచలన తీర్పు వెలువడింది. చిత్తూరు మొదటి మేయర్ కఠారి అనురాధ దంపతుల హత్య కేసులో ఐదుగురికి చిత్తూరు కోర్టు శుక్రవారం ఉరి శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. 2015 నవంబరు 17న కఠారి అనురాధ, మోహన్ దంపతులు నగరపాలక సంస్థ కార్యాలయంలోనే క్రూరంగా హత్య చేయబడ్డారు. పదేళ్ల సుదీర్ఘ విచారణ అనంతరం శుక్రవారం ఉదయం 10:50 గంటలకు న్యాయమూర్తి శ్రీనివాసరావు తుది తీర్పు ప్రకటించారు.

- చిత్తూరు లీగల్, ఆంధ్రజ్యోతి



ఇదీ తీర్పు!

- ఏ1 నుంచి ఏ5 దాకా చింటూ, వెంకటా చలపతి, జయప్రకాష్‌రెడ్డి, మంజునాథ్, వెంకటేష్‌లకు ఉరిశిక్ష.
- ఏ1 చింటూ బాధిత కఠారి కుటుంబీకులకు రూ.50 లక్షలు, గాయపడిన సతీష్‌కు రూ.20 లక్షలు పరిహారం చెల్లించాలి.
- ఏ2, ఏ3, ఏ4, ఏ5లకు రూ.11,500 చొప్పున జరిమానా.

సాక్షులకు నోటీసులు

పోలీసుల విచారణలో చెప్పిన వాంగ్మూలాన్ని కోర్టులో చెప్పకుండా అబద్ధం చెప్పిన 9 మంది సాక్షుల నుంచి సంజాయిషీ కోరుతూ నోటీసులు జారీ చేయాలని కోర్టు సిబ్బందిని న్యాయమూర్తి ఆదేశించారు.



వెంకటాచలపతి
జయ ప్రకాష్‌రెడ్డి
చింటూ
మంజునాథ్
వెంకటేశ్

కేసులో నిందితులు: శ్రీరామచంద్రశేఖర్ అలియాస్ చింటూతో పాటు 22 మంది.

సాక్షులు: 133 మంది. విచారించింది 57 మందిని

బెయిల్: చింటూ, జయప్రకాష్, మంజునాథ్ మినహా మిగిలినవారికి హైకోర్టు షరతులతో కూడిన బెయిళ్లను మంజూరు చేసింది. ప్రధాన నిందితుడు చింటూకు సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చింది. జయప్రకాష్‌రెడ్డి, మంజునాథ్‌లకు బెయిల్ రాకపోవడంతో రిమాండ్ ఖైదీలుగా కోర్టు వాయిదాలకు హాజరయ్యేవారు.

352 వాయిదాలు

2015 ఫిబ్రవరి 16న చిత్తూరు ఒకటవ పట్టణ పోలీసులు కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. అప్పటి నుంచి ఈ కేసుకు సంబంధించి 355 వాయిదాలు జరిగాయి. కొన్నిసార్లు నిందితులు నేరుగా కోర్టుకు హాజరుకాగా... ఇంకొన్నిసార్లు జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వాయిదాలకు హాజరయ్యారు. ఈ పదేళ్ల కాలంలో కఠారి దంపతుల హత్య కేసు రకరకాల కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది.2025 నవంబరు 10వ తేదిలోపు తీర్పు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా కోర్టు సాక్షుల విచారణను వేగవంతం చేసి శుక్రవారం శిక్షలు ఖరారు చేస్తూ తీర్పు ప్రకటించింది.

కేసు.. సెక్షన్లు..

హత్య జరిగిన సమయంలో ప్రత్యక్ష సాక్షి సతీష్‌కుమార్ నాయుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అప్పటి వన్ టౌన్ సీఐ నిరంజన్‌కుమార్ పలు సెక్షన్ల కింద 130-2015 నెంబరుతో కేసు పెట్టారు. 147, 148, 302, 307, 326, 120-బీ, 109 రెడ్‌విత్ 149, ఐపీసీ సెక్షన్ 212, 216, 201, ఐపీసీ సెక్షన్ 25 (1ఏ), సెక్షన్ 25 (1ఏఏ), సెక్షన్ 25 (1బీ)(ఏ), సెక్షన్ 25 (1బీ)(సీ), సెక్షన్ 27 (3) అండ్ సెక్షన్, 30ఆఫ్‌ది ఆర్మ్స్ యాక్ట్ 1959 కింద కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు. అప్పటి ఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు డీఎస్పీ లక్ష్మీనాయుడు ఆధ్వర్యంలో దర్యాప్తు సాగింది. 69 మంది వాంగ్మూలాలను నమోదు చేశారు. ఏ2 నుంచి ఏ23 వరకు ఉన్న నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. 22వ నిందితుడైన శ్రీకాళహస్తికి చెందిన కాసరం రమేష్‌ను విచారణ సమయంలోనే కోర్టు డిశ్చార్జ్ చేసింది. 21వ నిందితుడు శ్రీనివాసాచారి వయసైపోయి మరణించాడు.

తుది తీర్పు.. వారం రోజుల ఉత్కంఠ

పదేళ్ల సుదీర్ఘ విచారణ అనంతరం ఈ నెల 24వ తేదీన ఈ కేసు తుది దశకు చేరుకుంది. ఈ కేసులో ఉన్న నిందితులంతా కోర్టుకు వచ్చారు. ఏ1 నుంచి ఏ5 వరకు నిందితులపై శిక్ష ఖరారైందని, మిగిలినవారిపై కేసు కొట్టేస్తున్నట్లు కోర్టు తీర్పు ఇచ్చింది. శిక్ష పడ్డ చింటూ, వెంకటా చలపతి, జయప్రకాష్‌రెడ్డి, మంజునాథ్, వెంకటేష్‌లను కస్టడీలోకి తీసుకోవాలని ఆరవ అదనపు జిల్లా కోర్టు ఇన్‌చార్జి న్యాయమూర్తి శ్రీనివాస రావు ఆదేశించారు. ఐదుగురిపై తుది తీర్పును 30వ తేదీకి వాయిదా వేశారు. 30న చింటూ తరఫు న్యాయవాది విజయచంద్రారెడ్డి పలు కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పుల పత్రాలను జిల్లా న్యాయమూర్తికి అందించారు. నాలుగు గంటల సేపు వాదనల్ని వినిపించారు. పీపీ శైలజ కూడా కోర్టుకు తమ వాదనల్ని వినిపించారు. అలాగే వైద్యాధికారులు, జైలు సూపరింటెండెంట్, పోలీసులు, మానసిక వైద్యులు వేర్వేరుగా ఇచ్చిన నివేదికలను న్యాయమూర్తి పరిశీలించారు. తీర్పును శుక్రవారం వెల్లడిస్తానని చెప్పారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం పోలీసులు కోర్టు పరిధిలో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. కక్షిదారులను కూడా అనుమతించలేదు. మీడియా సిబ్బందిని కూడా పరిమితంగానే లోపలికి పంపించారు.



పదేళ్ల నిరీక్షణకు ఫలితం

మా అత్తామామలు కఠారి అనురాధ, మోహన్ హత్యకు కారణమైన చింటూతో పాటు మరికొంతమందిపై కేసు వేశాం. పదేళ్లపాటు ఈ కేసు నడిచినా ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందనే నమ్మకంతోవేచివున్నాం.ఈ పదేళ్లలో ఆర్థికంగా, రాజకీయంగా అష్టకష్టాలు పడ్డాం.కుటుంబ పెద్దల్ని పోగొట్టుకుని అనాథల్లా మిగిలాం.అయినప్పటికీ అత్తామామలను చంపిన వారికి శిక్షపడాలని కోర్టుల చుట్టూ తిరిగాం. అంతిమంగా న్యాయమే గెలిచింది.మా కుటుంబం ఇబ్బందుల్లో ఉన్నప్పుడు టీడీపీ అండగా నిలిచింది.

- కఠారి హేమలత,అనురాధ కోడలు



న్యాయవ్యవస్థపై నమ్మకం పెరిగింది

అమ్మానాన్నలను పోగొట్టుకుని చాలా కోల్పోయాం. చంపిన వారికి శిక్ష పడాలని కోర్టు చుట్టూ తిరిగాం. దేవుడి రూపంలో న్యాయస్థానం మాకు న్యాయం చేసింది. మొదటి నుంచి మాకు న్యాయవ్యవస్థపై నమ్మకం ఉంది. ఆ నమ్మకం ఈ రోజు రుజువైంది.

- లావణ్య, అనురాధ కుమార్తె



సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు

కేసు విచారణ ప్రారంభమైనప్పటి నుంచి నాకు సహకరించిన ఉన్నత స్థాయి అధికారులకు, పోలీసులకు, కోర్టు మానిటరింగ్ అధికారికి, సిబ్బందికి కృతజ్ఞతలు. సకాలంలో సాక్షులను కోర్టుకు హాజరుపరచడం సంతోషకరమైన విషయం,

- శైలజ, పబ్లిక్ ప్రాసిక్యూటర్

ఆ రోజు ఏం జరిగిందంటే..

తేదీ: 2015 నవంబరు 17
స్థలం: చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం
సమయం: ఉదయం 11.45 గంటలు

చింటూ, వెంకటాచలపతి బురఖా ధరించి కార్యాలయం లోపలికి వెళ్లారు. వారిద్దరి వెంట జయప్రకాష్‌రెడ్డి, మంజునాథ్, వెంకటేష్ ఉన్నారు. ఐదుగురూ మేయర్ ఛాంబర్‌లోకి వెళ్లారు. చింటూ ముఖానికి ఉన్న బురఖాను తీసి నేనే చింటూనంటూ గట్టిగా అరిచాడు. వెంట తెచ్చుకున్న లేడీస్ హ్యాండ్ బ్యాగులోంచి పిస్టల్ బయటకు తీశాడు. తననేం చేయొద్దంటూ అనురాధ భయంతో గట్టిగా అరిచారు. మేయర్ అనురాధను పాయింట్ బ్లాంక్‌లో కాల్చాడు. ఆమె అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు.

కఠారి మోహన్ అక్కడి నుంచి పరిగెత్తేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పీఏ రూమ్ వద్ద వెంకటేష్ కత్తితో నరకడంతో ఆ గాయంతోనే మోహన్ కేకలు పెడుతూ కాన్ఫరెన్సు హాల్లోకి పరిగెత్తారు. అక్కడ మంజునాథ్ కత్తితో కడుపులో పొడవగా జయప్రకాష్‌రెడ్డి కూడా నరికాడు. చింటూ, వెంకటాచలపతి పిస్టళ్లతో కాల్పులు జరిపినా మోహన్‌కు తగల్లేదు. ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేసేందుకు వెంకటాచలపతి ఎయిర్ గన్ (డమ్మీ గన్)తో కాల్పులు జరిపాడు. మోహన్‌కు బుల్లెట్ తగల్లేదు.



సతీష్‌కు గాయాలు: మేయర్ ఛాంబర్‌లోకి చింటూ వచ్చినప్పుడు సతీష్ అనే వ్యక్తి అంతకుముందే మేయర్‌తో పని ఉండి వచ్చాడు. మేయర్ దంపతులను కాపాడే ప్రయత్నం చేయగా, మంజునాథ్ అతడి వీపు మీద కత్తితో దాడి చేశాడు. దీంతో సతీష్ కూడా అక్కడే గాయాలతో పడిపోయాడు. ఆ తర్వాత వారు ఇంజనీర్ రూమ్ పక్కనున్న గోడ దూకి పారిపోయారు.

అనురాధ, మోహన్, సతీష్‌లను చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.అప్పటికే అనురాధ మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మోహన్, సతీష్‌లను వేలూరు సీఎంసీ ఆస్పత్రికి తరలించారు. మోహన్ చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మరణించారు. బతికి బయటపడ్డ సతీష్ ఈ కేసులో ప్రధాన సాక్షిగా నిలిచారు.

హత్య చేసి పోలీసుల వద్దకు..

హత్య జరిగిన రోజు మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో వెంకటాచలపతి, జయప్రకాష్‌రెడ్డి, మంజునాథ్ చిత్తూరు వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. తమకు కఠారి మోహన్ అనుచరుల నుంచి ప్రాణహాని ఉందని పోలీసులకు చెప్పారు. దీంతో పోలీసులు ఆ ముగ్గుర్నీ గంగవరం మండలంలోని మారేడుపల్లెలో ఉన్న మంజునాథ్ ఇంట్లో తమ అధీనంలోనే పెట్టుకున్నారు. ప్రాథమిక విచారణలో వారి హస్తం ఉందని తెలిసి 24వ తేదీన ఆ ముగ్గుర్నీ అరెస్టు చేసి రిమాండుకు పంపించారు.

లొంగిపోయిన చింటూ: అదే నెల 30వ తేదీన చిత్తూరు నాలుగో కోర్టులో చింటూ లొంగిపోయారు. రిమాండుకు పంపించారు. మరో రెండు మూడు రోజుల్లో వెంకటేష్‌ను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

- చిత్తూరు, ఆంధ్రజ్యోతి

నేటినుంచి రేషన్ సరుకుల పంపిణీ ప్రారంభం

చిత్తూరు కలెక్టరేట్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా 5.36 లక్షల మంది రేషన్‌కార్డుదారులకు నవంబరు నెల కోసం 9వేల టన్నుల బియ్యం, 250 టన్నుల చక్కెరను ప్రభుత్వం కేటాయించిందని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ లక్ష్మి తెలిపారు. 1379 చౌకదుకాణాల ద్వారా రేషన్‌సరుకుల పంపిణీ శనివారం ఉదయం 8గంటల నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

గంజాయి స్వాధీనం ముగ్గురి అరెస్టు

నగరి, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): నగరి మండల పరిధిలోని తడుకుపేట సమీపంలో గంజాయి తీసుకెళుతున్న ముగ్గురిని అరెస్టు చేశారు. వారి వద్దనుంచి 1.5 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ విక్రమ్ తెలిపిన వివరాల మేరకు.. గంజాయి తీసుకెళుతుండగా తడుకుపేటకు చెందిన సుమన్(42), దేవా(22), ఇందిరానగర్‌కు చెందిన తరుణ్(20)లను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 1.5కిలోల గంజాయిని, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను నగరి కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు.

'డీడీవో'ల ప్రారంభోత్సవం వాయిదా

చిత్తూరు కలెక్టరేట్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా నాలుగు రెవెన్యూ డివిజన్ కేంద్రాల పరిధిలో శనివారం ప్రారంభం కావాల్సిన డివిజన్ డెవలప్‌మెంట్ ఆఫీస్(డీడీవో)ల ప్రారంభోత్సవం వాయిదా పడింది. తుఫాన్ కారణంగా ఈ ప్రారంభోత్సవాలను వాయిదా వేయాలని ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.



ఐక్యతా పరుగు ప్రాముఖ్యాన్ని వివరిస్తున్న ఎస్పీ తుషార్

250 మందితో ఐక్యతా పరుగు

చిత్తూరు అర్బన్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జాతీయ ఏక్తా దివస్‌ను పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ తుషార్ మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ రక్షణ, సమగ్రత కోసం ఎంతో కృషి చేశారని ప్రశంసించారు. ఈ సందర్భంగా గాంధీ సర్కిల్ నుంచి పీవీకేఎన్ డిగ్రీ కళాశాల వరకు ఐక్యతా పరుగు నిర్వహించారు. సుమారు 250 మందికిపైగా విద్యార్థులు, పోలీసు సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు, ప్రజలతో ఏఎస్పీ రాజశేఖర్‌రాజు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శివానందకిశోర్, డీఎస్పీ సాయినాథ్, ఏఆర్ డీఎస్పీలు మహబూబ్‌బాష, చిన్నికృష్ణ, సీఐలు మహేశ్వర, నెట్టికంఠయ్య, ఎస్బీ సీఐ మనోహర్, ఈస్ట్ సీఐ నిత్యబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామకంఠంలో ప్రహరీ నిర్మాణం

- ఇరువర్గాల మధ్య ఘర్షణ
- నాగమవాండ్లపల్లెలో ఉద్రిక్తత

ఐరాల, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): ఐరాల మండల కేంద్రానికి సమీపంలోని నాగమవాండ్లపల్లెలో శుక్రవారం సాయంత్రం గ్రామకంఠం స్థలంలో ప్రహరీ నిర్మిస్తున్నారని ఇరు వర్గాలు మధ్య ఘర్షణ జరిగింది. అది కాస్తా ఉద్రిక్తతకు దారితీసింది. నాగమవాండ్లపల్లెలోని గ్రామకంఠం సర్వే నెంబరు 537/544లో ఓ వర్గం ప్రహరీ నిర్మించింది. ఈ నిర్మాణాన్ని గ్రామానికి చెందిన పృథ్వీ కుటుంబం అడ్డుకుంది. రెండువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. గ్రామస్తులంతా సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ దాడిలో పృథ్వీకి గాయాలు అయ్యాయని కల్లూరు సీఐ జయరామ్‌నాయక్, పూతలపట్టు సీఐ కృష్ణమోహన్ తెలియజేశారు. బాధితుడిని చికిత్స నిమిత్తం తిరుపతిలోని ఓ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయంపై పూర్వాపరాలు పరిశీలించి.. కేసు నమోదు చేస్తామని సీఐలు తెలియజేశారు. కాగా రాత్రికి గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కల్గకుండా పోలీసు బలగాలు దిగాయి.

అగ్నిప్రమాదంలో రూ.5లక్షల ఆస్తి నష్టం



ఇంటిలో మంటలు

చౌడేపల్లె, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి) : పెట్రోల్ చిల్లర అమ్మకాలతో ఓ ఇల్లు అగ్నికి ఆహుతైంది.చౌడేపల్లె మండలం కాగతిలో శారదమ్మ ఇంటి వద్దే కిరాణా దుకాణం పెట్టుకుని జీవనం సాగిస్తోంది.పల్లెలో ద్విచక్ర వాహనాలుండడంతో దుకాణంలో పెట్రోల్ కూడా విక్రయిస్తుండేది. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఒక వ్యక్తి పెట్రోల్ కోసం వచ్చాడు.శుక్రవారం కావడంతో సాయంత్రం దుకాణంలో దేవుడి వద్ద శారదమ్మ దీపం పెట్టింది. ఆమె కుమారుడు ఉదయ్ దీపం గమనించకుండా బాటిల్‌లో పెట్రోల్ పోస్తుండగా పొరపాటున దీపం జారి కింద పడి మంటలు చెలరేగాయి. పెట్రోల్ స్టాక్ ఉండడంతో మంటలు వేగంగా చెలరేగాయి. గమనించిన గ్రామస్తులు అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు.వెంటనే అగ్నిమాపకాధికారి సుబ్బరాజు సిబ్బందితో వచ్చి మంటలు అదుపు చేసేలోపే ఇంట్లో వస్తువులు,ఉదయ్ ద్విచక్రవాహనం కాలిపోయాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.5లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు.



కాలిపోయిన వస్తువులు



పోలీసుల సమైక్యతా పరుగు

తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో శుక్రవారం పోలీసు శాఖ ఆధ్వర్యాన సమైక్యతా పరుగు (రన్ ఫర్ యూనిటీ) తీశారు. పోలీసు పరేడ్ మైదానం నుంచి ఎంఆర్‌పల్లె సర్కిల్ వరకు విద్యార్థులు, పోలీసులు, నగర ప్రజలతో ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు పటేల్ చిత్ర పటానికి అదనపు ఎస్పీలు రవిమనోహరాచ్చారి, నాగభూషణరావు, శ్రీనివాసరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. దేశమంతా ఒక్కటే అనే భావనను ప్రజల్లో పెంపొందించడమే ఈ ర్యాలీ ఉద్దేశమని ఎస్పీ సుబ్బరాయుడు పేర్కొన్నారు.

→ ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

రుయాలో 152 మందికి షోకాజు నోటీసులు

తిరుపతి(వైద్యం), అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని రుయాస్పత్రిలో పారిశుధ్యం, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్లో పనిచేసే 152 మందికి సూపరింటెండెంట్ రాధ శుక్రవారం షోకాజు నోటీసులు జారీ చేశారు. వీరు ఎఫ్ఆర్ఎస్ (ఫేస్ రికగ్నిజేషన్ సిస్టం)లో హాజరు సకాలంలో వేయకపోవడాన్ని ఆమె గుర్తించి వారికి నోటీసులు జారీ చేశారు. ఎఫ్ఆర్ఎస్ హాజరు సకాలంలో వేయని వారిపై చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఎఫ్ఆర్ఎస్ హాజరు ఆధారంగానే జీతాలు అందుతాయని లేకపోతే ఆ రోజుటి జీతం అందదన్నారు.


సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 10 గంటల సమయం పడుతోంది. శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 19 కంపార్టుమెంట్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 3 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

బుధవారం హుండీ ఆదాయం: రూ.3.48 కోట్లు

గురువారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 56,078

తలనీలాలు సమర్పించినవారు: 17,539



ముక్కంటికి బంగారు కాసుల దండ వితరణ

శ్రీకాళహస్తి, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరస్వామికి శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన ఇందిర రూ.9.32లక్షల విలువైన 96గ్రాముల బంగారు కాసుల దండ, 650గ్రాముల వెండి బిందెను వితరణ చేశారు. వీటిని ఈవో బాపిరెడ్డి స్వీకరించి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. వారికి స్వామిఅమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలను అందజేశారు.



ఈవో బాపిరెడ్డికి బంగారు కాసుల దండ అందజేస్తున్న ఇందిర

కొండెక్కుతూ.. భజనలు చేస్తూ..

- ఘనంగా శ్రీవారి మెట్లోత్సవం



పాదాల మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న టీటీడీ సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి

తిరుపతి(కల్చరల్), అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): తిరుపతి అలిపిరి పాదాల మండపం వద్ద శుక్రవారం శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం ఘనంగా జరిగింది. పాదాల మండపం వద్ద పూజలు చేసి, కర్పూర హారతులిచ్చారు. పూర్వం నుంచీ ఎందరో మహనీయులు మెట్లమార్గంలో తిరుమల వెళ్లారని.. ఇలాంటి మెట్లోత్సవంలో పాల్గొనడం పుణ్యఫలంగా భావిస్తున్నట్లు టీటీడీ సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి తెలిపారు. భజన మండలి సభ్యులతో కలిసి గోవిందనామ భజనలతో సప్తగిరులను అధిరోహిస్తున్నట్లు దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు చెప్పారు. 3,500 మంది భజన మండలి సభ్యులతో కలిసి మెట్ల మార్గం గుండా తిరుమల వెళ్లి శ్రీవారిని దర్శించుకున్నారు.



భజన మండలి కళాకారులు

శ్రీవారిసేవలో ప్రముఖులు



అతుల్ సింగ్

తిరుమల శ్రీవారిని శుక్రవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో.. ఏపీ ఏసీబీ డీజీ అతుల్ సింగ్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

-తిరుమల, ఆంధ్రజ్యోతి

డ్రంకెన్ డ్రైవ్‌లో 41 మందికి జరిమానా

తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులో 41 మందికి జరిమానా విధిస్తూ తిరుపతి మూడవ అదనపు జ్యుడిషియల్ కోర్టు న్యాయమూర్తి సంధ్యారాణి శుక్రవారం తీర్పు చెప్పారు. ట్రాఫిక్ పోలీసులు నగరంలో తనిఖీలు నిర్వహించి, మద్యం తాగి వాహనాలు నడుపుతున్న దాదాపు 70 మందిపై కేసులు నమోదు చేశారు. వీరిలో 41 మందిని న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ట్రాఫిక్ కు అంతరాయం కలిగించిన 12 మందికి రూ.500 వంతున జరిమానా విధించారు.

గుంపులుగా వెళ్లండి

- శ్రీవారిమెట్టు మార్గంలో మరోసారి చిరుత కలకలం

చంద్రగిరి, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): శ్రీనివాసమంగాపురం నుంచి తిరుమలకు కాలినడకన వెళ్లే శ్రీవారిమెట్టు మార్గంలో చిరుత సంచారంతో కలకలం రేగింది. శుక్రవారం ఉదయం 150వ మెట్టు వద్ద అటవీ ప్రాంతంలోకి చిరుత దాటుతుండగా భక్తులు చూసి భయాందోళనకు గురై కేకలు వేయడంతో పారిపోయింది. అనంతరం భక్తులు టీటీడీ సెక్యూరిటీకి సమాచారమిచ్చారు. టీటీడీ సెక్యూరిటీ అప్రమత్తమై భక్తులను గుంపులు గుంపులుగా తిరుమలకు అనుమతించారు. చిన్న పిల్లలను జాగ్రత్తగా తీసుకెళ్ళాలని సూచించారు. అటవీ అధికారులు ఆప్రాంతంలో ప్రత్యేక ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేసి, పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. గతంలోనూ 2024 సెప్టెంబరులో, ఈ ఏడాది జూన్‌లోనూ ఈ మార్గంలో చిరుత సంచరించింది. ఈనేపథ్యంలో చిన్న పిల్లలున్న భక్తులను మధ్యాహ్నం 2 గంటల వరకే శ్రీవారి మెట్టు మార్గంలో అనుమతిస్తున్నారు. టీటీడీ అధికారులు శ్రీవారిమెట్టు మార్గంలో కాలినడకన తిరుమలకు వెళ్ళే భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకుని, అప్రమత్తంగా ఉండాలంటూ సూచిస్తున్నారు.



మూడు కేసుల్లో ఏడుగురికి

- ఇప్పటిదాకా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉరిశిక్ష విధిస్తూ తీర్పులు

స్వాతంత్ర్యానంతరం ఉమ్మడి చిత్తూరు జిల్లా చరిత్రలో ఒకేసారి ఐదుగురికి ఉరి శిక్ష పడిన ఘటనగా కఠారి మోహన్ దంపతుల కేసు నిలిచి పోతుంది. దీంతో కలిపి ఇప్పటి వరకు మూడు కేసుల్లో ఉరిశిక్ష విధిస్తూ న్యాయమూర్తులు తీర్పులిచ్చారు.



2020 ఫిబ్రవరి 24: కురబలకోట మండలం అంగళ్లులో ఓ పెళ్లికి వచ్చిన ఆరేళ్ల చిన్నారిపై లారీ క్లీనర్ పఠాన్ మహ్మద్ రఫీ(27) అత్యాచారానికి పాల్పడ్డాడు. చిన్నారి మృతి చెందింది. 2019 నవంబరు 7న జరిగిన ఈ ఘటనపై చిత్తూరు కోర్టు ఉరిశిక్ష విధించింది. దీనిని హైకోర్టును జీవిత ఖైదుగా మార్చడంతో నిందితుడు కడప సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు.

2023 ఆగస్టు 22: తంబళ్లపల్లె మండలం ఏటిగడ్డ తాండాకు చెందిన తల్లీ కూతుళ్లతో వివాహేతర సంబంధం పెట్టుకుని హతమార్చడం.. ఓ బాలికపైనా అత్యాచారానికి పాల్పడిన కేసులో మదనపల్లె ఫస్ట్ ఏడీజే కోర్టు మాలాలికి ఉరిశిక్ష విధించింది. నిందితుడు హైకోర్టుకు అప్పీలు చేయగా విచారణ పెండింగులో ఉంది.

అంత ఈజీ కాదు!

సాధారణంగా జిల్లా కోర్టులు విధించే ఉరిశిక్షలకు హైకోర్టు ఆమోదం తప్పనిసరి. ఆలోపు నిందితులు హైకోర్టుకు అప్పీలు చేసుకోవచ్చు. దీనిపై హైకోర్టు విచారించి మెరిట్స్‌ను బట్టి కింది కోర్టు వేసిన శిక్షను ఖరారు చేయవచ్చు. లేదా జీవిత ఖైదుగా మార్చవచ్చు. మెరిట్స్ లేవని భావిస్తే శిక్షనే రద్దు చేయచ్చు. ఒకవేళ హైకోర్టు కూడా కింది కోర్టు తీర్పునే ఖరారు చేస్తే నిందితులకు సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశముంది. అంతిమంగా సుప్రీంకోర్టు కూడా ఉరిశిక్షను ఖరారు చేస్తే నిందితులకు మిగిలిన ఏకైక అవకాశం రాష్ట్రపతికి క్షమాభిక్ష పిటిషన్ పెట్టుకోవడమే. రాష్ట్రపతి కరుణించి శిక్షను రద్దు చేయడం లేదా, తీవ్రతను తగ్గించే నిర్ణయం తీసుకోవచ్చు. లేదా క్షమాభిక్ష పిటిషన్‌ను తిరస్కరించనూ వచ్చు. అలా తిరస్కరిస్తే నిందితులకు అన్ని దారులూ మూసుకుపోయినట్టే.

ఉరిశిక్ష పడిన నేరస్తులు సెంట్రల్ జైలుకే

రాష్ట్రంలో ఏ కోర్టు ఉరిశిక్ష వేసినా నేరస్తులను నెల్లూరు, కడప, రాజమండ్రి, విశాఖల్లోని ఏదేని ఒక సెంట్రల్ జైలుకు పంపిస్తారు. ఉరిశిక్ష అమలయ్యే దాకా లేదా పైకోర్టులు ఆ శిక్షను రద్దు చేయడం లేదా మార్చడం చేసే దాకా అక్కడే ఉంచుతారు.

ఉరిశిక్ష అమలయ్యేది రాజమండ్రిలోనే

రాష్ట్రంలో ఎవరికి ఉరిశిక్ష పడినా అమలు చేసే సదుపాయం ఉండేది రాజమండ్రి సెంట్రల్ జైలులోనే. అక్కడ ఇద్దరు తలారులు అందుబాటులో ఉంటారు. రాష్ట్రంలో చివరగా ఉరిశిక్ష అమలు చేసింది 1978లో అని తెలుస్తోంది. ఆ తర్వాత ఎవరినీ ఉరి తీయలేదని జైళ్లశాఖ వర్గాలు చెబుతున్నాయి.

- తిరుపతి, ఆంధ్రజ్యోతి

అన్నప్రసాదం ట్రస్టుకు 6 నెలల్లో రూ.180 కోట్ల విరాళాలు

తిరుమల, అక్టోబరు31(ఆంధ్రజ్యోతి): వెంగమాంబ అన్నప్రసాద ట్రస్టుకు భక్తుల నుంచి ఆరు నెలల కాలంలో రూ. 180 కోట్లు విరాళంగా అందాయి. అంటే సగటున రోజుకు కోటి రూపాయలు ఈ ఒక్క ట్రస్టుకే భక్తులు సమర్పిస్తున్నారు. శ్రీనివాసుడి సమక్షంలో అన్నదానం అన్నది గొప్ప పుణ్యకార్యక్రమం కావడంతో విశేషంగా స్పందిస్తున్నారు. ఇప్పటికే ఈ ట్రస్టు వద్ద రూ.2,300 కోట్లు డిపాజిట్లు రూపంలో ఉన్నాయి. ఈ మొత్తం మీద వచ్చే వడ్డీతోనే ప్రస్తుతం అన్నదాన కార్యక్రమం జరుగుతోంది. అన్నప్రసాదకేంద్రంలో ఆయుధ పూజ సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో ముచ్చటిస్తూ టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ ఈ వివరాలు తెలిపారు. 1985లో అన్నదాన కార్యక్రమం తిరుమలలో ప్రారంభించగా 1994లో శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుగా మారి సేవలందిస్తోంది.

టీటీడీ ఆలయాలన్నింటిలోనూ అన్నదానం

వెంగమాంబ భవనంతో పాటు వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు, బయట ఫుడ్ కౌంటర్ల ద్వారా కూడా అన్నప్రసాదాలు అందిస్తున్నారన్నారు. త్వరలో టీటీడీ అనుబంధ ఆలయాల్లోనూ రోజువారీ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. ఇందుకోసం శ్రీవాణి ట్రస్టు నిధులను వినియోగిస్తామన్నారు.

అన్నప్రసాద భవనంలో ఆయుధపూజ

తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో శుక్రవారం ఆయుధపూజ జరిగింది. అన్నప్రసాదాల తయారీకి వినియోగించే యంత్రాలు, పాత్రలకు పూజలు చేశారు. అనంతరం అన్నదానం సిబ్బందిని ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ సత్కరించారు. కిచెన్‌తో పాటు కూరగాయలు నిల్వచేసే ప్రాంతాలను ఈవో పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. కాగా కిచెన్ ఆధునీకరణ సమయంలో చేయనున్న తాత్కాలిక ఏర్పాట్ల గురించి అధికారులు ఈవోకు వివరించారు.



విజిబుల్ పోలీసింగ్

- సాయంత్రం 5 నుంచి రాత్రి 11 గంటల వరకు రోడ్లపై ఉండాలి
- కమ్యూనిటీ వ్యవస్థ బలోపేతానికి పటిష్ఠ ప్రణాళిక

తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో విజిబుల్ పోలీసింగ్‌కు ఎస్పీ సుబ్బరాయుడు ప్రాధాన్యమిస్తున్నారు. నేరాల కట్టడికి ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. ఈ దిశగా పోలీస్ యంత్రాంగాన్ని పటిష్ఠపరిచే చర్యలు చేపడుతున్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతి రోజూ సాయంత్రం 5 నుంచి అర్ధరాత్రి 11 గంటల వరకు పోలీసులు రోడ్లపైనే కనిపించాలంటూ డీఎస్పీలకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. దీంతో పోలీసు స్టేషన్ల వారీగా విజిబుల్ పోలీసింగ్‌కు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రతి రోజూ సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు ఎస్టీఎఫ్ పార్టీలను వెంట పెట్టుకుని ఎస్‌ఐలు, ఏఎస్‌ఐలు,పోలీసులు బృందాలుగా విడిపోయి రోడ్లపైకి వచ్చి పనిచేయాలని ఎస్పీ నిర్ణయించారు. రాత్రి 8 నుంచి 11 గంటల వరకు ఎస్ఐలు వీధుల్లోకి వచ్చి ప్రజలతో కలసి పర్యటించాలని చెప్పారు. నేరాలు, దొంగతనాలు, సైబర్ నేరాలు, గంజాయి, ఎర్రచందనం స్మగ్లింగ్ కట్టడికి గట్టిగా పనిచేసి జిల్లాను నేర రహిత ప్రాంతంగా మార్చాలని అధికారులు ఆలోచిస్తున్నారు. ప్రజా చైతన్యంతోనే నేరాల కట్టడి సాధ్యపడుతుందని భావించిన సీఎం చంద్రబాబు ఆ దిశగా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. దీంతో ఉన్న సాంకేతిక వ్యవస్థలను వాడుకుంటూనే ప్రజల భాగస్వామ్యంతో 'కమ్యూనిటీ ఫస్ట్' పేరిట విస్తృతంగా ప్రజల్లోకి వెళ్ళి ప్రచారం చేయాలని ఎస్పీ సుబ్బరాయుడు నిర్ణయించారు. ఆర్థిక, సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించి.. కట్టడి చేసే దిశగా వ్యూహం రచిస్తున్నారు. మరోవైపు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు, హత్యలు నివారించడానికి ప్రత్యేక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు.

ఆగండి.. ముఖం కడుక్కుని వెళ్లండి

మరోవైపు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న తీరు తెన్నులపై యంత్రాంగం అధ్యయనం చేసింది. ప్రధానంగా తెల్లవారు జామున 2 నుంచి 4 గంటల మధ్య రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని పోలీసు శాఖ గుర్తించింది. ఈ క్రమంలో 'కాసేపు ఆగండి.. ముఖం కడుక్కుని వెళ్లండి' అంటూ వాహనాలను ఆపి తనిఖీలు చేసి డ్రైవర్లను నిద్ర మత్తులో నుంచి మేల్కొలిపే దిశగా ఆలోచిస్తున్నారు.

ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను వేగవంతం చేయండి

తిరుపతి(కలెక్టరేట్), అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను వేగవంతం చేయాలని కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియ పూర్తయితే పీఎం కిసాన్ నగదు రైతుల ఖాతాలో జమవుతుందని చెప్పారు. కలెక్టరేట్‌లో శుక్రవారం డీఆర్వో నరసింహులుతో కలిసి ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈకేవైసీ పెండింగ్, ఆధార్ నంబర్, బ్యాంకు ఖాతాలకు లింక్ కాకపోవడం, మ్యుటేషన్, రాంగ్ ఆధార్ వంటి సమస్యలతో పెండింగులో ఉన్న 57,096 దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. రెండు, మూడో విడతల్లో నగదు జమ చేసేటప్పటికి అర్హులైన రైతులను గుర్తించి లబ్ధి పొందేలా చూడాలని సూచించారు. జిల్లా వ్యవసాయాధికారి ప్రసాద్, సహాయ వ్యవసాయాధికారి ధనంజయరెడ్డి, కోఆపరేటివ్ అధికారిణి నాగవర్ధనమ్మ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్

ఎరువుల సరఫరాలో ఇబ్బందుల్లేకుండా చూడండి

రైతులకు ఎరువుల సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ఆయన జిల్లా వ్యవసాయాధికారి ప్రసాదరావు, ఏపీ మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజరు. పవన్, వ్యవసాయ సహాయ సంచాలకుడు ధనంజయరెడ్డి తదితరులతోసమీక్షించారు. యూరియా 7,969 టన్నులు, డీఏపీ 1,086 టన్నులు, ఎంవోపీ 527 టన్నులు, కాంప్లెక్సు 5,877 టన్నులు, ఎస్ఎస్‌పీ 1,328మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయన్నారు. యూరియా కార్డుల ద్వారా ప్రతి రైతుకూ ఎకరాకు 3 బస్తాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

వైసీపీలో ముదిరిన రగడ ఇద్దరు నేతల సస్పెన్షన్

వెదురుకుప్పం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): గంగాధరనెల్లూరు నియోజకవర్గ వైసీపీలో రగడ ముదిరి పాకానపడింది.మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి వర్గంపై అసమ్మతినేతల పోరు తారస్థాయికి చేరిన క్రమంలో పాలసముద్రం ఎంపీపీ శ్యామల భర్త శివప్రకాష్‌రాజును, వెదురుకుప్పానికి చెందిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పేట ధనంజయులు రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ పార్టీ అధ్యక్షుడు కరుణాకరరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 26వ తేదిన ఎంపీపీ శ్యామలశివప్రకాష్‌రాజు ఇంట్లో అసమ్మతి నేతలు సమావేశమైన విషయం తెలిసిందే.దీంతో గంగాధరనెల్లూరు నియోజకవర్గ వైసీపీలో రగడ ముదిరింది.ఈ నేపథ్యంలో అసమ్మతి నేతలపై 'వేటు' వేయించడానికి వ్యూహం పన్ని ఇద్దరిని పార్టీ నుంచి సస్పెండ్ చేయించారు. ఈ సస్పెన్షన్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. గత బుధవారం విజయవాడలో వైఎస్ జగన్‌ను నారాయణ స్వామి కుమార్తె కృపాలక్ష్మి కలిసిన నేపథ్యంలో శుక్రవారం సస్పెన్షన్ ఉత్తర్వులు వచ్చాయంటూ ప్రచారం జరిగింది.

విద్యుత్ వైర్లు తగిలి షిఫ్ట్ ఆపరేటర్ మృతి

బుచ్చినాయుడుకండ్రిగ, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): కరెంటు తీగలకు మరమ్మతులు చేసే క్రమంలో విద్యుదాఘాతానికి గురై కాంట్రాక్ట్ షిఫ్ట్ ఆపరేటర్ కిన్నెర సాంబచిన్నయ్య (41) మృతి చెందారు. ఈ ఘటన బుచ్చినాయుడు కండ్రిగ మండలం లక్ష్మీపురం గిరిజన కాలనీ సమీపంలోని మామిడి తోటలో శుక్రవారం జరిగింది. నీర్పాకోట దళితవాడకు చెందిన సాంబచిన్నయ్య వెస్ట్‌వరత్తూరు సబ్‌స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్‌గా (ఒప్పంద ఉద్యోగి) పని చేస్తున్నారు. మొంథా తుఫానుతో లక్ష్మీపురం గిరిజన కాలనీ సమీపంలో పి.వెంకటసుబ్బయ్య నాయుడు మామిడి తోటలో మరమ్మతులకు గురైన విద్యుత్ వైర్లను సరి చేయడానికి శుక్రవారం ఉదయం 8గంటలకు వెళ్లారాయన. విద్యుత్ వైర్లకు మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు 11కేవీ వైర్లు తలపై తగలడంతో మృతి చెందారు. ఉదయం 9గంటల నుంచి ఆయన ఫోన్‌లో అందుబాటులోకి రాకపోవడంతో సహ ఉద్యోగి సంఘటనా స్థలానికి వెళ్లారు. అక్కడ సాంబ చిన్నయ్య మృతి చెంది ఉన్నారు. ఆయన కుటుంబీకులకు, డిస్కం ఏఈ చలపతికి ఆయన సమాచారమిచ్చారు. ఎస్‌ఐ హరిప్రసాద్‌కు ఏఈ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా సాంబచిన్నయ్యకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. గతంలో ఒకసారి విద్యుదాఘాతానికి గురై కోలుకున్నారు.

అత్తి వరదరాజస్వామికి ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తి, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా కొలువై ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆల యంలో అత్తి వరదరాజ విగ్రహ ప్రతిస్థాపన పూజలుజరుగుతున్నాయి. ఇందులోభాగంగా శుక్రవారం స్వామివారికి పలు రకాల అభిషేకాలు నిర్వహించి విశేషంగా అలంక రించి భక్తులకు దర్శనం కల్పించారు. అంతకు ముందు పలురకాల హోమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రుత్వికుల హోమం



స్వామివారిని దర్శించుకుంటున్న ఈవో తదితరులు

భాగస్వామ్యంతో పాలన అనుసంధానం సాధ్యం

తిరుపతి ఐఐటీలో క్రిస్ప్ భాగస్వామ్యంతో జాతీయ వర్క్‌షాప్ ప్రారంభం

ఏర్పేడు, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): భాగ స్వామం ద్వారా విద్యా సిద్ధాంతాలు, పాలన అంశాల మధ్య అనుసంధానం సాధ్యమవుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. తిరుపతి లోని ఐఐటీ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విభాగం, సెంటర్ ఫర్ రీసెర్చి ఇన్ స్కీం అండ్ పాలసీస్(క్రిస్ప్) సంయుక్తంగా మూడు రోజుల జాతీయస్థాయి వర్క్‌షాప్ పబ్లిక్ పాలసీ ఇన్ ప్రాక్టీస్‌ను అక్టోబరు 30 నుంచి నవంబరు 1 వరకు నిర్వహిస్తోంది. తిరపతి ఐఐటీ ప్రాం గణంలో అక్టోబరు 30న అధికారికంగా ప్రారం భించినప్పటికీ 31న నిపుణుల చర్చలు జరి గాయి. ఈ వర్క్‌షాప్‌లో ప్రజా విధానాల రూప కల్పన, అమలులో విశిష్ట సేవలందించిన ఐఏఎస్ అధికారులు, అకడమిక్ నిపుణులు, పరి శోధకలు పాల్గొని తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటున్నారు. ఈ వర్క్‌షాప్‌లో విశ్రాంత ఐఏఎస్ అధికారులు ఎస్ఎం విజయా నంద్, సుబ్రహ్మణ్యం, ఆర్ఎస్ జులానియా, రాజీవ్ సదానందన్, ఎస్‌జే కుంటే, చంద్రమౌళి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమా వేశంలో ఐఐటీ డైరెక్టర్ కేఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ... ఈ తరహా వర్క్‌షాప్‌లతో అనుభవాత్మక అభ్యాస్యాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు. అదే విధంగా క్రిస్ప్ సీఈవో ఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... భాగస్వా మ్యం డేటా ఆధారిత పాలనకు మార్గం శుభం చేస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న పరిశోధ కులు, పాలన, నిపుణులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రూపంలో ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ప్రజా విధానాల అనుభవాలపై పెరుగుతున్న ఆసక్తిని వర్క్‌షాప్ ప్రతిబింబించింది.

ప్రధాన చర్చలు

ఈ వర్క్‌షాప్‌లో పేదరిక నిర్మూలన, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్యం, విద్య, జనాభా గణాంకాలు, నైపుణ్య ఆధారిత ఉన్నత విద్య వంటి ప్రధాన అంశాలపై చర్చలు జరిగాయి. విద్యార్థులు ప్రజా విధానాల రూప కల్పన, అమలులో ప్రయోగిక అవగాహన పొందేందుకు నిపుణులు మార్గదర్శకత్వం వహించారు.

ఐఐటీ తిరుపతి-క్రిస్ప్ ఒప్పందం

వర్క్‌షాప్ తొలిరోజు ఐఐటీ తిరపతి, క్రిస్ప్ మధ్య దీర్ఘకాలిక భాగస్వామ్యానికి అవగాహన ఒప్పందం కుదిరింది. దీనిపై తిరుపతి ఐఐటీ డైరెక్టర్ కేఎన్ సత్యనారాయణ, క్రిస్ప్ కార్యదర్శి, సీఈవో సుబ్రహ్మణ్యం సంతకాలు చేశారు.విశ్రాంత ఐఏఎస్ అధికారి విజయా నంద్, అధ్యాపకులు పాల్గొని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ భాగస్వామ్యం ద్వారా ప్రజా విధానాల బోధన, పరిశోధన, డేటా ఆధారిత పాలనలో రెండుసంస్థలు కలిసి పని చేయనున్నాయి.



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ, క్రిస్ సీఈవో సుబ్రహ్మణ్యం

చింటూ రక్త చరిత్ర



చిత్తూరు, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి):కఠారి అనురాధ దంపతుల హత్య కేసులో ఉరి శిక్ష పడిన ఐదుగురు నిందితుల్లో ముగ్గురికి ఇదే తొలి నేరం కాగా.. ఇద్దరికి అప్పటికే నేర చరిత్ర ఉంది. ప్రధాన నిందితుడు చింటూ తన మేనమామ కఠారి మోహన్ కోసం అప్పటి ఎమ్మెల్యే సీకే బాబు మీద రెండు సార్లు హత్యాయత్నం చేయగా.. ఏ2 వెంకటాచలపతి ఓ కేసులో నిందితుడిగా ఉన్నాడు. చింటూ వద్ద పనులు చేసుకునే మిగిలిన ముగ్గురికీ గతంలో ఎలాంటి నేర చరిత్ర లేదు. ఐదుగురు నేరస్థుల్లో నలుగురికి పెళ్లి కాలేదు.

రెండుసార్లు సీకేపై హత్యాయత్నం

● శ్రీరామ చంద్రశేఖర్ అలియాస్ చింటూ (55) కఠారి మోహన్‌కు మేనల్లుడు. ముంబాయిలో మెరైన్ ఇంజనీర్‌గా పని చేసేవాడు. అప్పటి ఎమ్మెల్యే సీకే బాబుతో మేనమామకు నిత్యం గొడవలు జరుగుతుండడంతో.. ఆయనకు అండగా వుండడంకోసం ఉద్యోగాన్ని వదిలేసి 2006లో చిత్తూరు వచ్చేశాడు. 2007లో సీకే బాబుపై ఎమ్మెస్సార్ సర్కిల్ సమీపంలోని క్లబ్ వద్ద హత్యాయత్నం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి కఠారి మోహన్, చింటూల మీద కేసు నమోదైంది. తర్వాత కాలంలో కోర్టు ఈ కేసును కొట్టేసింది. అదే ఏడాది డిసెంబరు 31న కట్టమంచి సాయిబాబా గుడి ఎదురుగా కూడా సీకే బాబు మీద మరోసారి హత్యాయత్నం జరిగింది. బాంబు దాడిలో సీకే తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చేరగా, గన్‌మ్యాన్ మరణించారు. ఇక్కడా మోహన్, చింటూలపై కేసు నమోదు చేయగా, చింటూకు మాత్రం కోర్టు జీవిత ఖైదు విధించింది. తర్వాత హైకోర్టు ఈ కేసును కొట్టివేసింది.

● ఏ2 వెంకటాచలపతి (61) కర్ణాటక రాష్ట్రం ముళ్‌బాగళ్‌కు చెందినవాడు. కఠారి మోహన్‌కు అక్కడ బంధువులుండడంతో వెళ్తూ వుండేవారు. ఆయనతో పాటు చింటూ కూడా వెళ్లేవారు. అక్కడ చింటూతో వెంకటాచలపతికి పరిచయమైంది. 2007లో క్లబ్ వద్ద సీకే బాబు మీద జరిగిన హత్యాయత్నం కేసులో ఇతను కూడా నిందితుడిగా ఉన్నాడు. ఇతనికి భార్య, కుమార్తె ఉండగా, 2007కు ముందు ఆ రాష్ట్ర ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేసేవాడు.



● ఏ4 మంజునాథ్ (37) గంగవరం మండలం మారేడుపల్లెకు చెందినవాడు. చింటూ వద్ద వంట మనిషిగా పనిచేసేవాడు. కుక్కల్ని కూడా చూసుకునేవాడు.





● ఏ3 జయప్రకాష్‌రెడ్డి (33) చిత్తూరు నగరం గంగనపల్లె ప్రాంతానికి చెందినవాడు. చింటూ వద్ద ఆఫీసు బాయ్‌గా పనిచేసేవాడు. ఇతడి తండ్రి ఆటో డ్రైవర్.



● ఏ5 వెంకటేష్ (49) చిత్తూరు నగరం గంగనపల్లెకు చెందినవాడు. చింటూ కారు డ్రైవర్‌గా పనిచేసేవాడు.

● ఉరి శిక్ష పడ్డ వారిలో నలుగురికి పెళ్లి కాలేదు. ముళబాగళ్‌కు చెందిన వెంకటాచలపతికి మాత్రమే పెళ్లయి ఓ కుమార్తె ఉంది.ఏ3 జయప్రకాష్‌రెడ్డి 23 ఏళ్ల వయసు నుంచి, ఏ4 మంజునాథ్ 27 ఏళ్ల వయసు నుంచీ జైల్లోనే ఉంటున్నారు.

● పొట్ట కూటి కోసం వచ్చిన ఆ ముగ్గురు

ఏ3, ఏ4, ఏ5 జయప్రకాష్‌రెడ్డి, మంజునాథ్, వెంకటేష్ ప్రధాన నిందితుడు చింటూ వద్ద పొట్ట కూటి కోసం పనిలో చేరారు. అతని వద్ద రకరకాల పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. ఈ ముగ్గురికీ గతంలో ఎలాంటి నేర చరిత్ర లేదు. యజమాని వద్ద మెహర్బానీ కోసం హత్య కేసులో భాగస్వాములై జీవితాలను నాశనం చేసుకున్నారు.

నేరస్థుల్లో కనిపించని భయాందోళన

చిత్తూరు, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): ఉరిశిక్ష పడిన ఐదుగురు నేరస్థుల్లో ఎలాంటి భయాందోళనా కనించలేదు. జడ్జి ఉరిశిక్ష వేస్తూ తీర్పు చెప్పిన సమయంలో ఐదుగురు నేరస్థులూ కోర్టు హాలులో ఉన్నారు. ఆ సమయంలో వారిలో ఎలాంటి అలజడి కనిపించలేదు. ఏ5 వెంకటేష్ మాత్రం కాస్త కలత చెందినట్లు కనిపించారు. మిగిలినవారిలో ఎలాంటి రియాక్షన్ లేదు. చింటూ అనుచరులు మినహా మిగిలినవారి కుటుంబీకులు, బంధుమిత్రులు కోర్టు వద్దకు రాలేదు. చింటూ తల్లి కూడా వయసు మీద పడడం, అనారోగ్యం కారణంగా బెంగుళూరులోని మరో కుమారుడి వద్ద ఉంటున్నారు. ఆమె కూడా ఇక్కడికి రాలేదు.శిక్ష పడిన ఐదుగురినీ పోలీసులు కస్టడీకి తీసుకుని వ్యాన్లో కడప సెంట్రల్ జైలుకు తరలించారు. ఆ సమయంలో చింటూ కోర్టు హాలు నుంచి కింద ఉన్న వ్యాను ఎక్కేందుకు వస్తూ అక్కడ కనిపించిన అనుచరులకు నవ్వుతూ చెయ్యి ఊపి వ్యాన్ ఎక్కాడు.

రూ.54 లక్షల నిధులు నీటిపాలు..!

మరమ్మతులు చేసి నెలలు కాకుండానే పుదిపట్ల చెరువుకు మళ్లీ గండి



పుదిపట్ల చెరువు గండి పడి వస్తున్న నీరు

చౌడేపల్లె, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పుదిపట్ల చెరువు ఇటీవల కురిసిన వర్షాలకు నిండి మొరవ పోతుండగా కట్టకు గండి పడి నీరు వృథాగా పోతున్నాయి. సుమారు 150 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉండగా.. 300 ఎకరాల ఆయకట్టు సాగవుతోంది. నాయకుడు వినోద్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల చెరువుకట్ట మరమ్మతులకు రూ.54 లక్షల నిధులు మంజూరయ్యాయని, కట్ట పనులు నాసిరకంగా చేయడంతో నెలలు కాకుండానే చెరువు కట్టకు గండి పడిందన్నారు. కట్ట బలంగా లేకుండా 5 చోట్ల కట్ట నుంచి నీరు వస్తున్నాయని వాపోయారు. రూ.54 లక్షల నిధులు నీటి పాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి నాణ్యత లేని కట్ట పనులను పరిశీలించి మళ్లీ పనులు చేయించాలని.. గండిని పూడ్చాలని కోరుతున్నారు.

కఠారి కుటుంబానికి అండగా చంద్రబాబు

● పార్టీలో, ప్రభుత్వంలో సముచిత స్థానం

చిత్తూరు, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): హత్యకు గురైన కఠారి కుటుంబానికి సీఎం చంద్రబాబు అండగా నిలిచారు.టీడీపీలో, ప్రభుత్వంలో వారి కుటుంబీలకులకు పెద్ద పీట వేశారు. హత్య జరిగిన సమయంలో సీఎంగా ఉన్న ఆయన కేసు పటిష్టంగా ఉండేలా చూసుకున్నారు.టీడీపీలో పనిచేస్తున్న కఠారి మోహన్‌కు అప్పటి ఎమ్మెల్యే సీకే బాబుతో వైరం వల్ల అనేక రకాలుగా ఇబ్బంది పడేవాడు. రెండు సార్లు సీకే బాబు మీద జరిగిన హత్యాయత్నంలో మోహన్ పేరు వినిపించింది. 2014లో సాధారణ ఎన్నికల కంటే ముందు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో చిత్తూరు మేయర్ పోస్టు మహిళకు రిజర్వు అయింది. దీంతో మోహన్ తన భార్య అనురాధను గెలిపించుకున్నారు.

ఘటనా స్థలానికి సీఎం

2015 నవంబరులో హత్య జరిగిన తర్వాత అప్పుడు సీఎంగా ఉన్న చంద్రబాబు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. కొన్ని రోజుల తర్వాత నేరుగా హత్య జరిగిన చిత్తూరు మున్సిపల్ కార్యాలయానికి వచ్చారు. ప్రధాన ప్రత్యక్ష సాక్షి సతీష్ సహా మరికొందరు సాక్షులతో, కుటుంబీకులతో హత్య జరిగిన తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. హంతకుల్ని ఉద్దేశించి సమాజంలో అలాంటి కలుపు మొక్కల్ని ఏరి పారేస్తానని హామీ ఇచ్చారు. కేసు విచారణ సవ్యంగా జరిగేలా చూడాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు.

వారసురాలిగా మేయర్ పదవి

అనురాధ తర్వాత కొన్నాళ్ల పాటు డిప్యూటీ మేయర్ సుబ్రి ఇన్‌చార్జి మేయర్‌గా వ్యవహరించారు. గంగనపల్లె డివిజన్‌లో జరిగిన ఉప ఎన్నికలో అనురాధ కోడలు హేమలత కార్పొరేటర్‌గా గెలిచి, మేయర్‌గా బాధ్యతలు తీసుకున్నారు. టీడీపీ ఉన్నంతవరకు హేమలత, అప్పటి ఎమ్మెల్యే సత్యప్రభతో కలిసి అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని నగరాభివృద్ధికి కృషి చేశారు. కఠారి మోహన్ కుమారుడు ప్రవీణ్ టీడీపీ నగర అధ్యక్షుడిగా పనిచేశారు.

రెండుసార్లు ఇంటికి వెళ్లి పరామర్శ

కరోనా సమయంలో హేమలత భర్త ప్రవీణ్ మరణించగా, కొన్నాళ్ల తర్వాత ప్రతిపక్ష నాయకుడి హోదాలో చంద్రబాబు స్వయంగా ఇంటికి వెళ్లి ఆమెను పరామర్శించారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చిత్తూరులో చురుగ్గా ఉన్న హేమలత అంటే రుచించక వైసీపీ అక్రమ కేసులతో వేధించింది. అందులో భాగంగా ఓ పోలీసు జీపును ఆమె కాళ్లపై ఎక్కించగా, తీవ్రంగా గాయపడిన ఆమె సుమారు నెల రోజుల పాటు ఆసుపత్రిలో ఉన్నారు. ఇంటికి డిశ్చార్జి అయి వెళ్లిన ఆమెను మరోసారి చంద్రబాబు ఇంటికి వెళ్లి పరామర్శించారు.

అంతటా ఏకగ్రీవమైనా హేమలత విజయం

వైసీపీ హయాంలో 2021లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అక్రమ ఏకగ్రీవాలు, బెదిరింపులు చేసినా.. గంగనపల్లె డివిజన్లో మాత్రం హేమలత గెలిచారు. 50 డివిజన్లలో మూడు చోట్ల మాత్రమే టీడీపీ గెలవగా, వారిలో హేమలత ఉన్నారు.



చంద్రబాబుతో హేమలత దంపతులు (ఫైల్‌ఫొటో)

చుడా ఛైర్‌పర్సన్‌గా హేమలత

2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటును ఆశించిన హేమలతకు పార్టీ అధికారంలోకి వచ్చాక మంచి స్థానం దక్కింది. తొలుత పర్యాటక కార్పొరేషన్ డైరెక్టర్ పదవి ఇచ్చినా, ఆ తర్వాత ఆమె సేవలను గుర్తించిన సీఎం చంద్రబాబు చుడా ఛైర్‌పర్సన్ పదవి ఇచ్చి సముచిత స్థానాన్ని కల్పించారు.

బీటెక్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం



నందినిరెడ్డి చుట్టూ గుమికూడిన విద్యార్థులు

చిత్తూరు అర్బన్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఒత్తిడికి గురై శుక్రవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. తాలూకా పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. జీడీ నెల్లూరు మండలం సామిరెడ్డిపల్లెకు చెందిన తులసీరెడ్డి కుమార్తె నందినిరెడ్డి చిత్తూరులోని ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతోంది. గురువారం ఉన్నట్టుండి ల్యాబ్‌లో కళ్లు తిరిగిపడిపోయింది. కాలేజీ సిబ్బంది వెంటనే విద్యార్థిని తండ్రికి సమాచారం ఇచ్చారు. ఆయనొచ్చి ఆస్పత్రికి తీసుకెళ్లారు. శుక్రవారం కాలేజీకి వచ్చాక రికార్డులు కూడా సరిగా సమర్పించలేకపోయింది. దాంతో ఆరోగ్యం సరిగా లేకపోవడం వల్ల రెండు, మూడ్రోజులు సమయం తీసుకుని రికార్డులు సమర్పించాలని అధ్యాపకులు సూచించారు. ఈ నేపథ్యంలో తరచూ ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఒత్తిడికి గురైన నందినిరెడ్డి ఆ కళాశాల మూడో అంతస్తు నుంచి దూకేసి, ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన కాలేజీ సిబ్బంది ఆమెను వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లగా దవడ, కాలికి తీవ్రగాయాలయ్యాయని వైద్యులు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం వేలూరు సీఎంసీకి తీసుకెళ్లారు. ఆ విద్యార్థిని ఆస్పత్రికయ్యే ఖర్చులను తామే భరిస్తామని కాలేజీ యాజమాన్యం హామీ ఇచ్చింది.

గుడుపల్లె వద్ద ఇండస్ట్రియల్ పార్కు

భూ కేటాయింపు ప్రతిపాదనకు ప్రభుత్వ ఆమోదం

చిత్తూరు కలెక్టరేట్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): గుడుపల్లె మండలం లింగాపురం దిన్నె గ్రామం వద్ద ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు 2.13 ఎకరాల భూ కేటాయింపు ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి శుక్రవారం రెవెన్యూ అంశాలపై వివిధ జిల్లాల కలెక్టర్లతో సీసీఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి సాయిప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. చిత్తూరు నుంచి పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ.. చిత్తూరు మండలం మంగసముద్రం వద్ద కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు 8.08 ఎకరాల భూ కేటాయింపు ప్రతిపాదన ఉందన్నారు. ప్రత్యేక కార్యదర్శి మాట్లాడుతూ.. వివిధ కార్యక్రమాల కోసం భూ కేటాయింపు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.

చిత్తూరులో 144వ సెక్షన్ అమలు

చిత్తూరు అర్బన్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): దివంగత మేయర్ కఠారి అనురాధ, మోహన్ దంపతుల కేసుకు సంబంధించిన తీర్పు శుక్రవారం వెలువడిన నేపథ్యంలో చిత్తూరులో శాంతి భద్రతల పరిరక్షణకు 144 సెక్షన్ విధించినట్లు డీఎస్పీ సాయినాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతలను కాపాడటంతో పోలీసుశాఖకు ప్రజలు సహకరించాలన్నారు. సోషల్ మీడియా, ప్రజా వేదికల ద్వారా వివాదాస్పద వ్యాఖ్యలు చేయొద్దని పేర్కొన్నారు. ఎవరైనా ఉల్లఘింస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

5 కిలోల బంగారు దొరికిందని ప్రచారం

● పోలీస్ స్టేషన్‌లో తేల్చింది 50 గ్రాముల ఇత్తడి రేకు





పోలీస్ స్టేషన్‌లో చానుళ్ల, మునస్వామి - ఇత్తడి రేకు

చౌడేపల్లె, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): నరసింహస్వామి కొండలో ఇద్దరి వ్యక్తులకు 5 కిలోల బంగారు దొరికిందన్న వార్త సోషల్ మీడియాలో శుక్రవారం హల్ చల్ చేసింది. అయితే పోలీసుల విచారణలో 50 గ్రాముల ఇత్తడి రేకుగా తేల్చారు. గ్రామస్తుల కథనం మేరకు..చౌడేపల్లె మండలంలోని పెద్దకొండామారి పంచాయతీ కోటూరుకు చెందిన చానుళ్ల, మునస్వామి తమ గొర్రెలకు రోగాలు రాకుండా ఉండేందుకు అడవిచెట్ల బెరడు కోసం అడవికి వెళ్లారు. నరసింహస్వామి కొండలో బెరడు సేకరిస్తుండగా వారికి అర్ధ చంద్రాకారంలో ఓ ఇత్తడి రేకు దొరికింది. అయితే 5 కిలోల బంగారు కడ్డీ వారికి దొరికిందని ప్రచారం జరిగింది. దీంతో వారు గ్రామ పెద్దలను పిలుచుకుని పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తమకు దొరికిన ఇత్తడి రేకును చూపించారు. ఆ రేకు బంగారు కాదని తిరిగి వారికే ఇచ్చేసినట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు.

మందుల సరఫరాకు వాహనం మంజూరు



నూతన వాహనాన్ని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో సుధారాణి

చిత్తూరు రూరల్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోని పీహెచ్‌సీలకు మందులు సరఫరాకు కలెక్టర్ సుమిత్‌కుమార్ నూతన ఈచర్ వాహనాన్ని మంజూరు చేశారు. ఈ వాహనానికి డీఎంహెచ్‌వో సుధారాణి శుక్రవారం పూజలు చేసి, ప్రారంభించారు. మందులతోపాటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన ఇతర సేవలకు కూడా ఈ వాహనం ఉపయోగించనున్నారు. కార్యాలయ సూపరింటెండెంట్ గిరిధర్ రెడ్డి, డాక్టర్ నవీన్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ ఈఈ(ఎఫ్ఏసీ) బాధ్యతల స్వీకరణ



మధుసూదన రావు, వెంకటరమణ, సుధాకర బాబులను సత్కరిస్తున్న ఏపీసీ

చిత్తూరు సెంట్రల్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): జిల్లా సమగ్ర శిక్ష (ఎస్ఎస్)లో ఈఈ(ఎఫ్ఏసీ)గా అన్నమయ్య జిల్లాలో ఈఈగా పనిచేస్తున్న సుధాకర బాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఈఈగా పనిచేస్తుండిన మధుసూదన్‌రావు మాతృశాఖఅయిన తెలంగాణ రాష్ట్రం గ్రామీణనీటిపారుదలసంస్థకు బదిలీ అయ్యారు. అలాగే ఏఈగా పనిచేస్తుండిన టీఎం వెంకటరమణ కూడా మాతృశాఖైన ఎస్ఈ కార్పొరేషన్‌కు బదిలీపై వెళుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ ముగ్గురినీ శుక్రవారం సమగ్రశిక్ష కార్యాలయంలో ఏపీసీ వెంకటరమణ సత్కరించారు.

పంటలపై ఆగని గజదాడులు



ఏనుగుల దాడిలో ధ్వంసమైన మామిడిచెట్లు

కల్లూరు, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): పులిచెర్ల మండలంలో పంటలపై ఏనుగుల గుంపు దాడులు ఆగడం లేదు. మండలంలోని పాళెం పంచాయతీలో గురువారం పంటలపై ఏనుగుల గుంపులు దాడులు చేయడంతో మామిడికి అపారనష్టం వాటిల్లింది. తూర్పు విభాగం అటవీ ప్రాంతంలోని ఎగువచలం నుంచి బయలుదేరిన 16 ఏనుగుల గుంపు అటవీ సరిహద్దుకు సమీపంలో ఉన్న కోటపల్లి వద్దకు చేరుకున్నాయి. పాళెం పంచాయతీ జూపల్లిలోని వెంకట్రామయ్య, ఉదయ్, కళావతమ్మ, సుబ్బరత్న, నాగరాజు, సుబ్రహ్మణ్యం, లలితమ్మ, కోటపల్లిలోని రైతులు దామోదర్‌నాయుడు, నరేష్, దామోదరంలకు చెందిన మామిడిచెట్ల కొమ్మలను విరిచేశాయి. టేకుచెట్లు, మునగచెట్లను ఏనుగుల గుంపు ధ్వంసం చేశాయి. అక్కడి నుంచి వచ్చిన దారిలోనే ఏనుగుల గుంపు అడవిలోకి తిరుగుముఖం పట్టాయి. ఏనుగుల దాడిలో ధ్వంసమైన పంటలను శుక్రవారం ఎఫ్ఎస్‌వో మహమ్మద్ షఫీ, ఎఫ్‌బీవో మధు పరిశీలించారు. ఏనుగుల దాడిలో పంటలను కోల్పోయిన బాధిత రైతులకు నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

తుంబకుప్పం పీహెచ్‌సీలో కలెక్టర్ తనిఖీలు



పీహెచ్‌సీలో కలెక్టర్ సుమిత్ కుమార్

బంగారుపాళ్యం, అక్టోబరు31(ఆంధ్రజ్యోతి): రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం బంగారుపాళ్యం మండలంలోని తుంబకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని(పీహెచ్‌సీని) తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోగులతో ప్రేమపూర్వకంగా మెలగాలని డాక్టర్ లోహిత్‌కు సూచించారు. ఆస్పత్రిలో మందుల కొరత లేకుండా చూడాలని, పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. అనంతరం రోగులతో మాట్లాడుతూ.. వైద్యం, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. రికార్డులను పరిశీలించారు. ఆస్పత్రికి అవసరమైన పరిసరాలకు వెంటనే నిధులు మంజూరు చేస్తానని, నివేదిక సోమవారం లోపు పంపాలన్నారు. కాగా, ఆస్పత్రికి పది బెడ్లు కావాలని ఎంపీపీ అమరావతమ్మ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అంతకుముందు తగ్గువారిపల్లె పంచాయతీ కార్యాలయం వద్ద పారిశుధ్య పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. తగ్గువారిపల్లె ఉప సర్పంచు లోకనాథనాయుడు,హేమచంద్రనాయుడు, రమేష్, హరిప్రసాద్, జాకీర్ హుస్సేన్, హోమియోపతి వైద్యుడు సెల్వరాజ్, పంచాయతీ కార్యదర్శి శేషుకుమార్, ఏఎన్ఎంలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు మరువకూడదు



కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న ఎస్పీ తుషార్, దొరబాబు తదితరులు

చిత్తూరు అర్బన్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల త్యాగాలను మరువకూడదని ఎస్పీ తుషార్ అన్నారు. శుక్రవారం రాత్రి అమరవీరుల వారోత్సవాల ముగింపు సందర్భంగా చిత్తూరులోని గాంధీ విగ్రహ కూడలి నుంచి ఎంఎస్ఆర్ కూడలి వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. అమరవీరుల చూపిన ధైర్యం, త్యాగం, సేవలు మనందరికీ ప్రేరణగా నిలుస్తాయన్నారు. పోలీసుశాఖలో ప్రతి ఒక్కరూ వీటిని అనుసరించాలని చెప్పారు. ఈ ర్యాలీలో చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, డీఎస్పీ సాయినాథ్, ఏఆర్ డీఎస్పీ మహబూబ్‌బాషా, సీఐలు మహేశ్వర, నెట్టికంఠయ్య, ట్రాఫిక్ సీఐ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సాంబయ్య కండ్రిగ రోడ్డు పనుల పరిశీలన



రోడ్డు పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు కలెక్టరేట్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని కట్టమంచి సాంబయ్య కండ్రిగ బైపాస్ రోడ్డు పనులను శుక్రవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ పరిశీలించారు. పనులను వేగంగా చేయాలని, అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చాలని అధికారులను ఆదేశించారు. అలాగే శ్రీనగర్‌కాలనీలో కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ నరసింహప్రసాద్‌కు సూచించారు. ఏసీపీ నాగేంద్ర, ఎంఈ వెంకట్రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోషక విలువలతో కూడిన ఆహార తయారీపై శిక్షణ

చిత్తూరు అర్బన్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో వంట పనులు చేస్తున్న 30 మందికి ఈనెల 27 నుంచి 31వ తేదీవరకు తిరుపతిలో ఇండియన్ కలినరీ ఇన్‌స్టిట్యూట్, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమం జరిగింది. పోషకాహారంతో కూడిన ఆహార పదార్థాల తయారీలో నైపుణ్యతను పెంపొందించడం, పోషక విలువలను కాపాడే వంట విధానాలు, ఆహార భద్రత, పరిశుభ్రత, నిల్వ నిర్వహణలపై శిక్షణ ఇచ్చినట్లు సాంఘిక సంక్షేమశాఖ డీడీ విక్రమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

పలమనేరు
కుప్పం/పుంగనూరు

ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

● రోడ్డెక్కిన కేకేపేట విద్యార్థులు



మాట్లాడుతున్న రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు రామనాథం నాయుడు

కల్లూరు, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): పులిచెర్ల మండలం కేకే పేటలో ఆర్టీసీ బస్సుల సౌకర్యం కల్పించాలంటూ శుక్రవారం కళాశాల విద్యార్థులు రోడ్డెక్కారు. కేకే పేట నందవనం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పాకాల, చంద్రగిరి, పులిచెర్ల మండలాల నుంచి విద్యార్థులు వస్తారు. అయితే కళాశాలకు సమయంలో ఆర్టీసీ బస్సులు రాకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై కళాశాల ప్రిన్సిపాల్ తులసీరాం స్థానికంగా ఉన్న రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు రామనాథంనాయుడు తదితరుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రామనాథం నాయుడు ఇటీవల చిత్తూరు, పీలేరు ఆర్టీసీ డీఎంలను కలిసి కళాశాల విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. కళాశాల సమయంలో ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలని విన్నవించారు. అయినా ఆర్టీసీ అధికారుల్లో ఎలాంటి చలనం లేకపోవడంతో శుక్రవారం స్థానిక టీడీపీ నాయకులతో కలిసి కళాశాల విద్యార్థులు రోడ్డెక్కారు. చిత్తూరు, పీలేరు, మంగళం, పుంగనూరు ఆర్టీసీ బస్సులను కేకే పేట బస్టాండులో ఆపేసిన విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. పీలేరు ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్ఎండీ రోషన్ తన సిబ్బందితో కేకే పేటకు చేరుకొని స్థానిక టీడీపీ నాయకులతో చర్చించారు. ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి వారం రోజుల్లో పరిష్కరిస్తామని డీఎం హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. టీడీపీ నాయకులు గోపినాయుడు, శ్రీనివాసులు నాయుడు, భాస్కర్ నాయుడు, నాగరాజ నాయుడు, శంకర్, పార్థసారధి నాయుడు, జయచంద్ర నాయుడు, అరుణాచలం నాయుడు, రవి, మునికృష్ణమ నాయుడు, చంద్రశేఖర్ నాయుడు, తేజ నాయుడు, వైసీపీ నాయకులు మునిరత్నం, విద్యార్థులు పాల్గొన్నారు.

ముద్దలపల్లె చెరువుకు గండి

● సందర్శించిన ఎమ్మెల్యే అమరనాథరెడ్డి



గండి పడిన చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పెద్దపంజాణి, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): పెద్దపంజాణి మండలంలోని బొమ్మరాజుపల్లె పంచాయతీ వలసపల్లెలోని ముద్దపల్లె చెరువుకు గురువారం రాత్రి గండి పడింది. పలమనేరు-అప్పినపల్లె మార్గంలో ఉన్న ఈ చెరువుకు గండి పడటంతో శుక్రవారం ఉదయం నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. గండిని వెంటనే పూడ్చాలని అధికారులను ఆదేశించారు. పంట పొలాలు దెబ్బతినకుండా చెరువులో వెంటనే నీటి మట్టాన్ని తగ్గించి పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలన్నారు. అధికారులు వెంటనే పనులు చేయించారు. జలవనరుల శాఖ ఈఈ నాగార్జున, డీఈఈ చొక్లానాయక్, ఏఈలు లక్ష్మీనారాయణ, దేదీప్య, రహదారులు, భవనాలశాఖ ఎస్ఈ సురేష్‌బాబు, ఈఈ శ్రీనివాసులు, డీఈఈ ధనలక్ష్మి, ఏఈ ఆదికేశవులు, ఎంపీడీవో బాలాజీ, తహసీల్దారు హనుమంతు, నాయకులు శ్రీరాములు, మురహరిరెడ్డి, నాగరాజు, సోమశేఖరగౌడ, ప్రతాప్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

'ఆలయ అభివృద్ధికి సమిష్టిగా కృషిచేస్తాం'



ప్రమాణ స్వీకారం చేస్తున్న కాశీవిశ్వేశ్వర ఆలయ పాలకవర్గం

గంగవరం, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేస్తామని నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ ఆవరణలో నూతనంగా నియమించబడ్డ ఆలయ నూతన పాలకవర్గం చైర్మన్‌గా మురళీకృష్ణ, వైస్‌చైర్మన్‌గా మంజునాథ్, డైరెక్టర్లుగా సత్యవతి శ్రీబాబు, వీరప్ప, మోహన మురళీకృష్ణ, ఎంటీఆర్ ప్రసాద్, రెడ్డెప్ప, కుమారస్వామి గురుకుల్, సుజాత, మోహనప్రియ, భువనేశ్వరి, సరితలచే ఆలయ ఈవో కమలాకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాజన్న, కూటమి నాయకులు ఆర్‌వీ బాలాజీ, కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, కిరణ్, గిరి, మురళి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

గంగవరం, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): పలమనేరు పట్టణంలోని 14వ వార్డు టీడీపీ అధ్యక్షులు డిష్ శేఖర్ తల్లి శాంతమ్మ మృతిచెందడంతో వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి శుక్రవారం పరామర్శించారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు నాయకులు కుట్టి, సుబ్రహ్మణ్యం గౌడు, ఖాజా, నాగరాజు, కృష్ణమూర్తి, బీఆర్‌సీ కుమార్, చిన్ని, శ్రీనివాసులు, సుబ్బు, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

లేఅవుట్‌ల క్రమబద్ధీకరణకు గడువు పెంపు



అనధికార లేఅవుట్‌లను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

గంగవరం, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా వేసిన లేఅవుట్‌ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం 2026 జనవరి 23 వరకు గడువు పెంచిందని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తెలిపారు. శుక్రవారం పలమనేరు మున్సిపల్ పరిధిలోని పలు అనుమతిలేని లేఅవుట్‌లను ఆయన పరిశీలించి అవగాహన కల్పించారు. టీపీవో ఇందిర, టౌన్ సర్వేయర్ ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అలంకరణలో విరూపాక్షి మారెమ్మ

పుంగనూరు రూరల్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): పట్టణ నడిబొడ్డున వెలసిన విరూపాక్షి మారెమ్మ శుక్రవారం నవధాన్యాల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఉపవాసాలతో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

కార్యకర్తలకు అండగా టీడీపీ



కృష్ణానాయక్‌ను పరామర్శిస్తున్న చల్లా రామచంద్రారెడ్డి

పుంగనూరు, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): కష్టాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తోందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పాళ్యంపల్లెకి చెందిన రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణానాయక్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన్ను పరామర్శించారు. అనంతరం జనసేన మండల పార్టీ అధ్యక్షుడు విరూపాక్షి ఇటీవల కాలు దెబ్బతినడంతో ఆయన్ను పరామర్శించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శమిపతి, మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి, సీవీరెడ్డి, పోలీసుగిరి, చైతన్యరాయల్, నరేశ్‌రాయల్, ప్రసాద్ స్వామి తదితరులు పాల్గొన్నా

రాజ్యాంగ పరిరక్షణకు అందరి కృషి



పుంగనూరు రూరల్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంఈవో నటరాజరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బసవరాజ ప్రభుత్వ హైస్కూల్‌లో రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవాన్ని నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో కలిసి నిర్వహించారు. విద్యార్థులకు రాజ్యాంగ పరిరక్షణపై వ్యాస రచనలు పోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. చౌడేపల్లె మండలం మర్రిమాకులపల్లె విద్యార్థిని పూజ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పూజను అభినందించారు.

త్వరలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌గా అభివృద్ధి

ఏఎంసీ పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి



మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

గంగవరం, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): త్వరలోనే పలమనేరులో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటు కాబోతోందని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి అన్నారు. శుక్రవారం పలమనేరు మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం మార్కెట్ కమిటీ ఆవరణలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వద్ద దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నూతనంగా ఎంపికైన మార్కెట్ కమిటీ చైర్మన్ ఆలకుప్పం రాజన్న, వైస్‌చైర్మన్ దిలీప్‌కుమార్, డైరెక్టర్లు శ్రావణి, హేమలత, వెంకటరమణ, జయమ్మ, శాంతమ్మ, నదీమ్, ప్రియ, చంద్రమోహన్, సోమశేఖర్, మునిరత్నమ్మ, రఘు, రెడ్డెప్ప, వెంకటరమణారెడ్డి, వెంకటమునిరెడ్డి, రుద్రమూర్తిలచే ఎమ్మెల్యేతోపాటు మార్కెట్ కమిటీ కార్యదర్శి సంజీవకుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కలగాలంటే మార్కెటింగ్ సదుపాయం ముఖ్యమన్నారు. మన పలమనేరు మార్కెట్ తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల్లో ఉండటంతో రైతులు పండించిన పంటలను సకాలంలో మార్కెట్‌కు తరలించగలిగితే మంచి ధరలను పొందడానికి అవకాశముందన్నారు. రైతుల పంటల ఆధారంగా మార్కెట్‌ను మరింత విస్తరించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కుప్పంలో ఇతర రాష్ట్రాలు, దేశాలకు పంటలను ఎగుమతి చేయడానికి కార్గోసేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. అన్నివిధాలా అండగా నిలబడుతున్న కూటమి ప్రభుత్వానికి రైతులు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా జనసేన అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, జిల్లా టీడీపీ అధ్యక్షులు సీఆర్ రాజన్ లతోపాటు జిల్లా నలుమూల నుంచి టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

ప్రజలతో మమేకమవ్వండి



సమావేశంలో మాట్లాడుతున్న పీఎస్ఎం

రామకుప్పం, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): నిరంతరం ప్రజలతో మమేకమై, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పార్టీ పటిష్టతకు నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని ఏపీఎస్ఆర్టీసీ వైస్‌చైర్మన్ మునిరత్నం, ఉడా చైర్మన్ డా.సురేష్‌బాబులు పిలుపునిచ్చారు. శుక్రవారం రామకుప్పం మండలం పీఎంకేతండా, పంద్యాలమడుగు, గొరివిమాకులపల్లె, బందార్లపల్లె, చెల్దిగానిపల్లె, కొంగనపల్లె, బైపరెడ్లపల్లె పంచాయతీల పార్టీ శ్రేణుల సమావేశాల్లో వారు మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం చంద్రంబాబు నేతృత్వంలో ప్రస్తుతం అనూహ్యామైన అభివృద్ధి జరుగుతోందని, పేదరికం నిర్మూలనే ధ్యేయంగా సంక్షేమ ఫలాలను విరివిగా అందిస్తోందని తెలిపారు. సమావేశాల్లో గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర డైరెక్టరు మునస్వామి, టీడీపీ బీసీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పత్ర నారాయణాచారి, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణానాయక్, టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ అధ్యక్షులు ఆనందరెడ్డి, ఆంజనేయరెడ్డి, వైస్‌ఎంపీపీ వెంకట్రామగౌడు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తమిళనాడు వాసి మృతి



మృతుడు అహ్మద్ అలీ

వి.కోట, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): వి.కోట మండలం రామతీర్థం గ్రామం వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తమిళనాడుకు చెందిన వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు... తమిళ నాడు రాష్ట్రం పేర్నాంబట్టుకు చెందిన అహ్మద్‌అలీ, అతని భార్య జబీన్‌తాజ్ గురువారం రాత్రి ద్విచక్రవాహనంలో పేర్నాంబట్టు నుంచి కర్ణాటక రాష్ట్రం కేజీఎఫ్‌కు బయలుదేరారు. మార్గం మధ్యలోని రామతీర్థం గ్రామం వద్ద ఓ ట్రాక్టరును డ్రైవర్ రివర్స్ చేస్తుండగా అటుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ప్రమాదంలో అహ్మద్ అలీ తీవ్రంగా గాయపడటంతో స్థానికులు వి.కోట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విపత్తు వేళ వైసీపీ విషప్రచారం: గౌనివారి

రామకుప్పం/ శాంతిపురం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన వేళ బాధితులకు అండగా నిలవాల్సిన తరుణంలో వైసీపీ విషప్రచారాలకు పాల్పడుతోందని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం తుఫాన్ తీవ్రతను ముందస్తుగా అంచనా వేసి అధికార యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేయడంతో నష్ట తీవ్రత తగ్గిందన్నారు. అంతేకాకుండా సీఎం చంద్రబాబు, డీసీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించి బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అన్ని వసతులు అందేలా కృషి చేశారన్నారు. తుఫాన్ తగ్గుముఖం పట్టకముందే సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టి బాధితుల్లో ధైర్యాన్ని నింపారని తెలిపారు.

రైతుల సంక్షేమానికి కృషి



పుంగనూరు, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): సహకార బ్యాంకు నుంచి విరివిగా రుణాలు అందించి రైతులను ఆదుకుంటామని సింగిల్‌విండో చైర్మన్ పగడాల రమణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బ్యాంక్ ఆవరణలో అధికారులు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంట సాగు కోసం బ్యాంకు నుంచి రుణాలు అందిస్తున్నట్లు వివరించారు. ఈ రుణాలతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఆశయంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో బ్యాంక్ డైరెక్టర్లు కోలాట వెంకటరమణ, శ్రీనాథ్ రెడ్డి, బ్యాంక్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొలింపల్లెలో పారిశుధ్య పనులు



కొలింపల్లెలో చెత్తను శుభ్రం చేయిస్తున్న ఈవోఆర్డీ కృష్ణవేణి

చౌడేపల్లె, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): కొలింపల్లెలో పంచాయతీ అధికారులు ఎట్టకేలకు పారిశుధ్య పనులు చేపట్టారు. శుక్రవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో చెత్తడబ్బాలకు నిప్పు అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన ఈవోఆర్డీ కృష్ణవేణి పంచాయతీ సిబ్బందితో పారిశుధ్య పనులు చేపట్టారు. రోడ్డు పక్కన చెత్తా చెదారాలను తొలగించి బ్లీచింగ్ వేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏక్తా దివస్



సదుం, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): సదుం ఎస్ఐ షేక్ షావలి ఆధ్వర్యంలో జాతీయ ఏక్తా దివస్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వినాయక పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సత్యనారాయణ, మహిళా పోలీసులు, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో వసతులు మెరుగు పరుస్తాం

● కడ పీడీ వికాస్‌మర్మత్



కుప్పం, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): కుప్పం నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ వసతిగృహాల్లో వసతులు మెరుగుపరిచేందుకు అన్ని చర్యలు చేపడతామని కడా పీడీ వికాస్‌మర్మత్ తెలిపారు. శుక్రవారం కుప్పం పట్టణంలోని ప్రభుత్వ బీసీ, ఎస్సీ బాలుర వసతి గృహాలను ఆయన సందర్శించారు. వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు, తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందితో చర్చించారు. కార్యక్రమంలో కడ పీఏసీ మెంబర్ రాజ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజు, కౌన్సిలర్ సోమశేఖర్, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, నేతలు శ్యాంసుందర్, భరత్, చంద్రన్న, సురేష్, వేలు, సెంథిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ఎస్సీ, ఎస్టీలకు అందించాలి



కేంద్ర పథకాలను అందించాలని కోరుతున్న దళిత సంఘ నాయకులు

పుంగనూరు రూరల్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ పథకాలు ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కేటాయిస్తున్న పథకాలను సక్రమంగా అందించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని దళిత సంఘ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో నరసింహులు, అశోక్ కుమార్, కృపాకర్ మాట్లాడుతూ భారతదేశంలో నాణేలపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలని డిమాండ్ చేశారు. శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళా పొదుపు సంఘాల్లో అవినీతి పెరుగుతోందని, సంఘమిత్రలు ఇష్టారాజ్యంగా నిధులను దుర్వినియోగం చేస్తున్నారని వాపోయారు. పత్రపల్లెలో శ్మశానానికి స్థలం కేటాయించాలని ప్రజలు కోరారు. డిప్యూటీ తహసీల్దారు నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో నారాయణ, ఏఎస్ఐ అశ్వర్థనారాయణ, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా రాహుకాల పూజలు

చౌడేపల్లె, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయంలో శుక్రవారం శాస్త్రోక్తంగా రాహుకాల పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రీతికరమైన రాహుకాలంలో పసుపు, కుంకుమ, గంధం, పంచామృతాలతో అభిషేకాలు చేపట్టారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ ఈవో ఏకాంబరం ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సమస్యలపై సకాలంలో స్పందించండి

● అధికారులకు నగరి మున్సిపల్ చైర్మన్ సూచన

నగరి, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలపై సకాలంలో స్పందించాలని అధికారులకు చైర్మన్ నీలమేఘం సూచించారు. శుక్రవారం ఉదయం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. నగరి ఏరియా వైద్య శాలలో సక్రమంగా మందులు పంపిణీ చేయడం లేదని చెప్పారు. పందులు, దోమలు బెడద అధికంగా ఉందని కౌన్సిలర్ ఇంద్రయ్య పేర్కొనగా, నివారణ చర్యలు తీసుకుం టామని కమిషనర్ కృష్ణారెడ్డి తెలిపారు. కొత్తపేట శ్మశాన వాటిక సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ మోహన్‌రాజు కోరారు. కౌన్సిల్‌కు సమాచారం లేకుండా మైన్స్ అధికారులే క్వారీలకు అనుమతులు ఇస్తున్నారని, అలాంటప్పుడు సమావేశాలెందుకని కొందరు కౌన్సిలర్లు నిరసన వ్యక్తం చేశారు. మొత్తానికి అజెండాలో పేర్కొన్న అంశాలను చర్చించకుండా కేవలం అరగంటలోనే సమావేశాన్ని ముగించడం గమనార్హం. అన్ని శాఖల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో నగరి విద్యార్థిని ప్రతిభ



దేవిశ్రీకి ప్రశంసా పత్రం అందజేస్తున్న ఎస్పీ తుషార్ - సత్రవాడలో డీఎస్పీ అజీజ్ ద్వారా జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులు

నగరి, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): పోలీసు అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో నగరిలోని సత్రవాడ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని దేవిశ్రీ మూడో స్థానంలో నిలిచింది. ఈ విద్యార్థినికి శుక్ర వారం ఎస్పీ తుషార్ ప్రశంసాపత్రం అందజేశారు. అలాగే మండల స్థాయిలో జరిగిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాలలో జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను డీఎస్పీ అజీజ్ అందజేశారు. ఎంఈవో శ్రీదేవి, సీఐ విక్రమ్, హెచ్ ఎం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కాగా, వారోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం రాత్రి డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు, ఆటో డ్రైవర్లు, కార్మిక యూనియన్ సభ్యులు బైపాస్ రోడ్డు నుంచి టవర్‌క్లాక్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎగువ రాగిమానుపెంట విద్యార్థి ఎంపిక



వాసు

బంగారుపాళ్యం, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి అండర్-17 నెట్‌బాల్ పోటీలకు ఎగువ రాగిమాను పెంట జడ్పీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న వాసు ఎంపికైనట్లు హెచ్‌ఎం నాగమణి శుక్రవారం తెలిపారు. ఈనెల ఎనిమిదో తేదీన విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటాడని చెప్పారు. ఉపాధ్యాయులు, పీఈటీ దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

పీఎంజేవై పనుల పరిశీలన



కేవీపురంలో వాటర్‌ప్లాంటు పనులను పరిశీలిస్తున్న ఎస్‌ఈ ప్రసన్నకుమార్

విజయపురం, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలో పీఎంజేవై పనులను శుక్ర వారం చిత్తూరు ఆర్‌డబ్ల్యూ ఎస్ ఎస్‌ఈ ప్రసన్నకుమార్ పరిశీలించారు. కేవీపురంలో వాటర్‌ప్లాంటు పనులను, విజ యపురం, శ్రీహరిపురం ఎస్టీ కాలనీలో పైప్‌లైన్ పనులను పరిశీలించారు. ఈఈ విజ యకుమార్, డీఈ శ్రీహరి, ఏఈ గిరీష్‌కుమార్, కాంట్రాక్టరు ఏకుమలై పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సన్మానం



బాబూ రాజేంద్రప్రసాద్ దంపతులను సన్మానిస్తున్న ఆర్డీవో, సీఐ తదితరులు

బంగారుపాళ్యం, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ విరమణ పొందిన బంగారు పాళ్యం తహసీల్దార్ బాబూ రాజేంద్రప్రసాద్‌ను సన్మానించారు. తహసీల్దార్ కార్యా లయ ఆవరణంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో భవాని, సీఐ కత్తి శ్రీనివా సులు, మాజీ తహసీల్దార్లు సుశీలమ్మ, బెన్‌రాజ్, మధుసూదన్‌రావు, డీటీ కళ్యాణి, ఆర్ ఐలు శివకుమార్, బాబు, సర్వేయర్ లావణ్య, టీడీపీ నాయకులు కోదండయాదవ్, కొండేటి శివ, రమేష్, సీపీఎం నేత మురళి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీకి నివాళి



ఇందిరా గాంధీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న రమేష్‌బాబు తదితరులు

శ్రీరంగరాజపురం, అక్టో బరు 31 (ఆంధ్రజ్యోతి): పుల్లూరు క్రాస్‌రోడ్డులో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆమెకు కాంగ్రెస్ నాయ కులు శుక్రవారం నివాళి అర్పించారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి రమేష్ బాబు, నాయకులు గోవర్ధన్ రెడ్డి, గౌతమ్, శివప్రకాష్‌రెడ్డి, నాదమునిరెడ్డి, దినకర్‌ప్రసాద్, సుబ్బరాయల్, నరసింహ రెడ్డి, పుష్పరాజ్, విశ్వనాథ్, మునికృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నగరి: పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మున్సి పల్ వైస్ చైర్మన్ బాబు, చిరంజీవిరెడ్డి, నాగేశ్వరరావు, ఏసయ్య, కుమార్, గోపాల్, పరంధాం, మోహన్, దేశన్, తంగవేలు పాల్గొన్నారు.

పూతలపట్టు: ఎం.బండపల్లెలో ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి, నివాళి అర్పించారు. నేతలు పూతలపట్టు ప్రభాకర్, వెంకటేశ్, పర దేశి, చిట్టిబాబు, అంబికా, కుమారి, గంగాధర్, దాము, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దాం



విజేతలైన విద్యార్థులతో నిర్వాహకులు

చిత్తూరు సెంట్రల్, అక్టోబరు31 (ఆంధ్రజ్యోతి): అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దామని యువ తకు ఇండియన్ ఆయిల్ కార్పొరే షన్ లిమిటెడ్ (ఐవోసీఎల్) సీని యర్ ఆపరేషన్ మేనేజర్ నారా యణ పిలుపునిచ్చారు. శని వారం విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ 2005లో భాగంగా శుక్రవారం పీవీకేఎన్ డిగ్రీ కళాశాలలో వ్యాసరచన, వక్తృత్వ పోటీ లను ఐవోసీఎల్ నిర్వహించింది. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సి పాల్ జీవనజ్యోతి, ఐవోసీఎల్ మేనేజర్లు సాగర్, హర్ష, మురళి పాల్గొన్నారు.

కొండాపురంలో తాగునీటికి ఇక్కట్లు



వ్యవసాయ బోరు వద్ద తాగునీటి కోసం మహిళల కుస్తీ

గుడిపాల, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): శ్రీరంగం పల్లె పంచాయతీ కొండాపు రంలో తాగునీటి కోసం గ్రామస్థులు ఇక్కట్లు ఎదు ర్కొంటున్నారు. వారం కిందట విద్యుత్ స్తంభం నాటడానికి గొయ్యి తవ్వ డంతో గ్రామానికి వచ్చే తాగునీటి పైపులైను పగిలి పోయింది. అప్పటినుంచి తాగునీటి సరఫరా ఆగిపోయింది. అప్పటినుంచి సమీపంలో ఉన్న ఓ వ్యవసాయ బోరు వద్ద కుస్తీలు పడి మరీ మహిళలు నీటిని పట్టుకోవాల్సి వస్తోంది. ఈ విష యాన్ని సంబంధిత అధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదని గ్రామస్థులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ద్రౌపది అమ్మవారికి పూజలు



వెదురుకుప్పం, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): కార్వేటి నగరంలోని ద్రౌపదీ సమేత ధర్మరాజుల దేవ స్థానంలో శుక్ర వారం అమ్మవా రికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు.

ఇదేం పని?

చెరువుకు కాలువ కొట్టి నీళ్లు వదిలేశారు!

వెదురుకుప్పం, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): ఓవైపు ప్రభుత్వం వర్షపు నీటి నిల్వల కోసం చర్యలు చేపడుతోంది. ఈ పరిస్థితుల్లో వెదురుకుప్పం మండలంలో దీనికి భిన్నంగా చెరువులో నిండిన నీళ్లను కాలువ కొట్టి మరీ వదిలేశారు. బ్రాహ్మణపల్లె వద్ద మంచినీటి చెరువు ఉంది. ఈ చెరువు ఇటీవల కురిసిన వర్షాలతో నిండింది. అయితే కొందరు ఈ చెరువుకు కాలువ కొట్టి నీటిని వదిలేశారని గ్రామస్థులు శుక్రవారం తెలిపారు. ఈ పనిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంత జరుగుతున్నా.. క్షేత్ర స్థాయి ఉద్యోగులు ఏం చేస్తున్నారన్న ప్రశ్న తలెత్తుతోంది.

బ్రాహ్మణపల్లె సమీపంలో మంచినీటి చెరువుకు కొట్టిన కాలువ నుంచి వృథాగా పోతున్న నీరు



ప్రజలకు అండగా నిలవడానికే పల్లెనిద్ర

● ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్



సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్

పెనుమూరు, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): ప్రజలతో మమేకమై.. వారికి అండగా నిలవడానికే పల్లె నిద్ర చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ తెలిపారు. శుక్రవారం రాత్రి ఎల్లంపల్లె గ్రామంలో పల్లె నిద్ర చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిష్కారం కోసం అధికారులతో చర్చించారు. బండ పల్లె దారి నీవానదిలో కొట్టుకుపోయిందని, శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరారు. అనంతరం రూ.88వేలు, రూ.85వేల చొప్పున మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రుద్రయ్యనాయుడు, నేతలు లోకనాథ నాయుడు, యువరాజులు నాయుడు, తలారి రెడ్డెప్ప, భాస్కర్, ప్రసాద్‌రెడ్డి, చిరంజీవిరెడ్డి, మనోహర్ రెడ్డి, కృష్ణమూర్తి నాయుడు, జనసేన నేత యుగంధర్, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

సమైక్యతే దేశ భవితకు మార్గం



వెదురుకుప్పం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): సమైక్యతే దేశ భవితకు మార్గ మని కార్వేటినగరం డైట్ విశ్రాంత ప్రిన్సిపాల్ చిట్టిబాబు అన్నారు. సర్దార్ వల్ల భాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం కార్వేటినగరం జిల్లా విద్యా శిక్షణ సంస్థ(డైట్)లో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన చిట్టిబాబు.. ఛాత్రోపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ దామోదరం, అధ్యాపకులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: మండల కేంద్రంలో సీఐ కత్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఏక్తా దివస్ కార్యక్రమంలో ఎస్‌ఐ ప్రసాద్, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశా లల, జూనియర్ కాలేజీ విద్యార్థులు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, హెచ్‌ఎం రాజేంద్ర పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీలు



రికార్డులు పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు

పెనుమూరు, అక్టో బరు 31 (ఆంధ్రజ్యోతి): రామకృష్ణాపురం అంగన్ వాడీ కేంద్రాన్ని శుక్ర వారం జడ్పీ సీఈవో రవి కుమార్ నాయుడు తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా సిబ్బందికి పలు సూచనలిచ్చారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకో వాలని చెప్పారు. సెక్రటరీ హబీబ్, అంగన్‌వాడీ టీచర్, వర్కర్ పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య



సుమతి మృతదేహం

బంగారుపాళ్యం, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): ఉరే సుకుని ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘ టన శుక్రవారం రాత్రి తగ్గువారిపల్లెలో జరిగింది. తగ్గువారిపల్లెకు చెందిన అరుణ్ భార్య సుమతి(30) శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుంది. చుట్టుపక్కల ఉన్నవారు గమ నించి సుమతిని కిందకి దింపి బంగారుపాళ్యం ప్రభు త్వాస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెంది నట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న సీఐ కత్తి శ్రీనివాసులు తన సిబ్బందితో ఆస్పత్రికి వచ్చి మృతదేహాన్ని పరిశీ లించి వివరాలు సేకరిస్తున్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం పరిశీలన



సిబ్బందికి సూచనలిస్తున్న అధికారులు

నగరి, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): నగరి మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో నిర్మి స్తున్న మరుగుదొడ్లను పంచాయతీరాజ్ ఎస్‌ఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఈఈ మధు సూదన్, డీఈ సుబ్బరాయులు, వీరభద్రం శుక్రవారం పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలిచ్చారు. ఓవైపు న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి మరోవైపు ప్రజల కోసం మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్‌ఈ తెలిపారు.

నగరిలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

నగరి, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం నగరిలోని పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ పతా కాలను మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ నీలమేఘం, కమిషనర్ కృష్ణారెడ్డి, టవర్‌క్లాక్ వద్ద ఏఐటీయూసీ కార్యవర్గ సభ్యుడు ఏసుదాసు ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య, నాయకులు వేణు, మురళి, చందామల్లై, హంస, రాజేంద్ర, సిరావుద్దీన్, నాగరాజు, దశరథ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధుడి సేవలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి



న్యాయమూర్తికి జస్టిస్ కేఎస్ ముదగల్‌కు జ్ఞాపికను అందిస్తున్న ఏఈవో రవీంద్రబాబు

ఐరాల(కాణిపాకం), అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కేఎస్ ముదగల్ కుటుంబ సమేతంగా శుక్రవారం కాణిపాక వరసిద్ధుడిని దర్శించుకున్నారు. ఆమెను ఏఈవో రవీంద్రబాబు ఆలయ మర్యాదలతో ఆహ్వానించి స్వామి దర్శన ఏర్పాట్లు చేశారు. సూప రింటెండెంట్ కోదండపాణి, ఆలయ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గణపతి పూజ



గుడిపాల, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): దళవాయిపల్లెలో పునర్నిర్మించిన బసవనారాయణ స్వామి ఆలయ మహాకుంభాభిషేకం ఆదివారం జరగనుంది. ఇందులో భాగంగా శుక్రవారం గణపతి పూజను గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. ఈ పూజలో పరిసర గ్రామస్థులు కూడా పాల్గొన్నారు.

రోడ్డుపై నిలిచిన వర్షపునీరు



వెదురుకుప్పం, అక్టో బరు 31 (ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం మండ లంలో అమ్మపల్లె క్రాస్ రోడ్డు నుంచి కొటార్వేడుకు వెళ్లే రహదారిలో ఈదుల వారిపల్లె వద్ద రోడ్డుపై వర్షపు నీరు నిలిచింది. దీనివల్ల వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు.

ఆటస్థలంలో పాములబెడద

● భయాందోళనలో పూతలపట్టు ఉన్నత పాఠశాల విద్యార్థులు



పిచ్చిమొక్కల మధ్యే ఆడుకుంటున్న విద్యార్థులు

పూతలపట్టు, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): పూతలపట్టు ఉన్నతపాఠశాల ఆటస్థలంలో పాములబెడదతో విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారు. మొత్తం 400 మందికిపైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరికి పాఠశాల పక్కనే ఆటస్థలం ఉంది. ఈ ఆటస్థలంలో పిచ్చిమొక్కలు, వరిగడ్డి పెరిగిపో యింది. ఇక్కడే పిల్లలు ఆడుకుంటున్నారు. పిచ్చిమొక్కల మధ్య పాములు సంచరిస్తుండడంతో విద్యార్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే విద్యార్థినులకు ఉన్న మరుగుదొడ్ల వద్ద ముళ్ల చెట్లు ఉండడంతో అక్కడా విష పురుగుల బెడద ఉండటంతో వారు ఇబ్బంది పడుతున్నారు. తరగతి గదుల మధ్య చెత్తాచెదారం పేరుకుని దోమలు ఎక్కువయ్యాయి. ఇకనైనా బడిలోని సమస్యలను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

విపత్తు వేళ వైసీపీ విషప్రచారం: గౌనివారి

రామకుప్పం/ శాంతిపురం, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన వేళ బాధితులకు అండగా నిలవాల్సిన తరు ణంలో వైసీపీ విషప్రచారాలకు పాల్పడుతోందని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో ధ్వజమె త్తారు. రాష్ట్ర ప్రభుత్వం తుఫాన్ తీవ్రతను ముందస్తుగా అంచనా వేసి అధికార యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేయడంతో నష్ట తీవ్రత తగ్గిందన్నారు. అంతేకాకుండా సీఎం చంద్రబాబు, డీసీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించి బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అన్ని వసతులు అందేలా కృషి చేశారన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదర్శనీయుడు



నగరి టవర్‌క్లాక్ వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న బీజేపీ నాయకులు

గుడిపాల, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదర్శనీయుడని సీఎన్‌ఆర్ కళా శాల వ్యవస్థాపకుడు లోకేష్ అన్నారు. శుక్రవారం కళాశాలలో సర్దార్ జయంతి వేడుకలను నిర్వహిం చారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి అర్జున్, ప్రిన్స్ పాల్ రామచంద్ర, అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురం: జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా 49.కొత్తపల్లెమిట్ట కూడలిలో ఎస్‌ఐ సుమన్ ఆధ్వర్యంలో విజయవాణి పబ్లిక్ స్కూల్, విశ్వేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులు శుక్ర వారం మానవహారం నిర్వహించారు. విజయవాణి కరస్పాండెంట్ వెంకటాద్రి నాయుడు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నగరి: టవర్ క్లాక్ వద్ద మానవహారం నిర్వహించారు. ఎస్ఎస్‌సీ కో-ఆర్డినేటర్ భాస్కర్‌రాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నారాయణస్వామి నాయుడు, ఈశ్వర్ చంద్రప్రసాద్‌రెడ్డి, రమేష్‌నాయుడు, అట్లూరి శ్రీనివా సులు, గుణశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అన్న పూర్ణశారద, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరి గిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సీత విజయ లురెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ పీవో డాక్టర్ ధనుంజయరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోండి

గుడిపాల, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేక అధికారి గుణశేఖర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం గుడిపాలలోని జడ్పీ హైస్కూల్, ఎంపీడీవో కార్యాలయం, ఆస్పత్రి, వసతి గృహాలను పరిశీలించారు. పారిశుధ్యం లోపిస్తే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చ రించారు. తరచూ వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. కార్యదర్శులకు పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీవో శిరిష, డిప్యూటీ ఎంపీడీవో కృష్ణప్రసాద్, హెచ్‌ఎం దుర్వాసులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం: తహసీల్దార్

గంగాధరనెల్లూరు, అక్టోబరు 31 (ఆంధ్ర జ్యోతి): మారుమూల గ్రామాల్లో ప్రజా సమ స్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామని తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ఆత్మ కూరు దళితవాడలో పౌరహక్కుల దినో త్సవం, భూముల రీసర్వే కార్యక్రమంపై సర్పంచ్ జయచంద్రారెడ్డి అధ్యక్షతన శుక్ర వారం సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్థానికులు పలు సమస్యలను ప్రస్తా వించారు. ఎంపీడీవో మనోహర్‌గౌడ్, మండల సర్వేయర్ గణేష్, ఏఎస్ఐ దామోదరం, వీఆర్వో రూహి ఫాతిమా, పంచాయతీ కార్య దర్శి సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

వరద బాధితులకు చేయూత



నగరి, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): కీళ పట్టు ఆంజనేయస్వామి గుట్ట, టీఆర్ కండ్రిగ సమీపంలోని ఇందిరానగర్‌లోని వరద బాధితులకు నిత్యావసర వస్తువులు నగరి నియోజకవర్గ కాపు సంఘ అధ్యక్షుడు ఎంవీ బాబు శుక్రవారం పంపిణీ చేశారు. వేలు, జగదీష్, గాంధీ, శేఖర్, మణి, మల్లికార్జున్, అరుల్, ముత్తు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి వితరణ



విజయపురం, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): ఇష్టకామేశపురం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సి ళ్లను రిటైర్డు ఉపాధ్యాయుడు చంద్రయ్య శుక్ర వారం వితరణ చేశారు. హెచ్‌ఎం కులశేఖర్, టీచర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తమిళనాడు వాసి మృతి

వి.కోట, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): వి.కోట మండలం రామతీర్థం గ్రామం వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తమిళనాడుకు చెందిన వ్యక్తి మృతి చెందాడు. తమిళనాడు రాష్ట్రం పేర్నాంబట్టుకు చెందిన అహ్మద్‌అలీ, అతని భార్య జబీన్‌తాజ్ గురు వారం రాత్రి ద్విచక్రవాహనంలో పేర్నాంబట్టు నుంచి కర్ణాటక రాష్ట్రం కేజీఎఫ్‌కు బయలుదే రారు. మార్గంమధ్యలోని రామతీర్థం గ్రామం వద్ద ఓ ట్రాక్టరును డ్రైవర్ రివర్స్ చేస్తుండగా అటుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ప్రమాదంలో అహ్మద్‌అలీ తీవ్రంగా గాయప డటంతో స్థానికులు వి.కోట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెంది నట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చినుకు పడితే చిత్తడే...!

శ్రీరంగరాజపురం, అక్టోబరు 31 (ఆంధ్ర జ్యోతి): కొద్దిపాటి వర్షం వస్తే చాలు 49.కొత్త పల్లె, బసివిరెడ్డిపల్లె, 49.కొత్తపల్లెమిట్ట కాలనీ లోని రోడ్లన్నీ మురుగుతో బురదమయంగా మారుతున్నాయి. దీంతో ఆ ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ రోడ్లలో మోకాల్లోతు గుంతల్లో నిలిచిన వర్షం నీటితో గుంతలు తెలియక వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయా లని ప్రజలు కోరుతున్నారు.

